నవతెలంగాణ
మహబూబ్‌నగర్
బుధవారం | జనవరి 31, 2024 | www.navatelangana.com

సివిల్ రైట్స్ డే ను ప్రతి నెల 30వ తేదీన నిర్వహించాలి

- ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోర్ కృష్ణయ్య

నవతెలంగాణ-గండీడ్

ఎస్సీ,ఎస్టీ,పౌర హక్కుల అవగాహన సదస్సు ప్రతి నెల 30వ తేదీన మండల పరిధిలోని ఏదో ఒక గ్రామంలో నిర్వహించాలని,ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోర్ కృష్ణయ్య అన్నారు. ఉమ్మడి గండీడ్ మండల తహసీల్దార్లు ఏ గ్రామంలో నిర్వహించారో,సమాధానం చెప్పాలని వారు మంగళవారం డిమాండ్ చేశారు. ప్రతి నెల పౌరులకు అవగాహన సదస్సు నిర్వహించడం వల్ల ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని,పౌర హక్కుల పై అవగాహన పెంపొందుతుందన్నారు. కచ్చితంగా ప్రతినెల ఏదో ఒక గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించాలని,నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్య తీసుకోవాలని,మండల రెవిన్యూ అధికారులను కోరారు.

గాంధీజీకి ఘన నివాళి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

దేశం కోసం ప్రాణాలను అర్పించిన వారి సేవలను ఎప్పటికీ మర్చిపోలేము అని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు.అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అమరుల స్మృత్యర్థం 2 నిమిషాలు మౌనం పాటించారు . అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది ప్రాణాలర్పించారని, వారి స్మృత్యర్థం ప్రతి సంవత్సరం జనవరి 30న అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, ఐ అండ్ పి ఆర్ ఏ డి యు.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులు స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



దివ్యాంగులందరూ స్వయం ఉపాధి తో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డీఆర్డీఓ పీడీ యాదయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ , సిడ్బి అధ్వర్యంలో దివ్యాంగులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ. జిల్లా లోని చిన్న, చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలైనటువంటి దివ్యాంగులను గుర్తించి ,వారికి వారి ప్రతిభకు తగ్గట్టుగా వారు చేస్తున్న వ్యాపారాలను బలోపేతం చేస్తూ మెరుగైన జీవనోపాధిని పొందడానికై ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అర్హులైన దివ్యాంగులకు 25వేల ఆర్థిక సహాయాన్ని 38 మందికి ఇచ్చారు. ప్రతి నిరుపేద దివ్యాంగుల్ని గుర్తించి వారికి ఆర్థిక సాయం అందించేలా చేస్తామని అన్నారు. అడిషనల్ పీ డీ శారద , డీపీఎం చెన్నయ్య, హమీద్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీ లక్ష్మీ, పిఎస్ శ్రీనివాస్, ఉదయ్ కె ,జిల్లా మేనజర్ అరుణ్ ప్రసాద్ రెడ్డి , కమ్యూనిటీ లీడర్లు మధుబాబు, నరేందర్ లబ్ధిదారులు కృష్ణవేణి, జగన్, నూర్జహాన్ మరియు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న అంగన్వాడీల సమ్మె



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

బీజేపీ ప్రభుత్వం ఉద్యోగ కార్మికుల పట్ల తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడీలు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి పిలుపునిచ్చారు. అంగన్వాడీ టీచర్ల జనరల్ బాడీ సమావేశం జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగింది .దీనికి జిల్లా గౌరవ అధ్యక్షులు నల్లవెల్లి కురుమూర్తి హాజరై ప్రసంగిస్తూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాల కాలంలో అంగన్వాడి ఉద్యోగుల పర్మనెంట్, కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటిటీ చెల్లింపు, తదితర ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదన్నారు. పైగా ఐసీడీఎస్‌ను ప్రైవేటీకరించడానికి బడ్జెట్ తగ్గించి క్రమంగా నిర్వీర్యపరుస్తుందని. ఈ విధానాలను నిరసిస్తూ బడ్జెట్ పెంచాలని, పర్మనెంట్ చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు సంపూర్ణంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందులో సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్ ,సరోజ నారాయణమ్మ ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నా ఓటమికి కాంగ్రెస్, బీజేపీ కలయికే

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ జరగలేని విధంగా మహబూబ్ నగర్ లో కాంగ్రెస్... బీజేపీ కలిసి నా ఓటమికి పనిచేసాయి మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మహబూబ్ నగర్ నియోజకవర్గ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో ఈ నియోజకవర్గ రాష్ట్రంలోని అన్ని రంగాలలో అభివృద్ధి వైపు నడిపించానని తెలిపారు.మా కుటుంబం పై నాపై అబద్ధం ప్రచారాలను రెచ్చగొట్టి రెండు పార్టీల సిద్ధాంతాలు పక్కనపెట్టి నన్ను ఓడించేందుకు కుట్రలు చేసి విజయం సాధించారని తెలిపారు.5 ఏండ్లు మన్నే శ్రీనివాస్ రెడ్డి పార్లమెంటు స్థాయిలో చక్కటి సేవలు అందించారని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అధిష్టానం నిర్ణయం కు అనుగుణంగా ప్రతి ఒక్కరు పని చేయాలని తెలిపారు. శాసన సభ ఎన్నికల్లో అందరు కష్టపడి పని చేశారని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కష్టపడి పని పనిచేసే టీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు గెలిపించుకునేందుకు కృషి చేయాలని కోరారు. అంతకంటే ముందు గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. అనంతరం గ్రామ సర్పంచులను సన్మానించారు. కార్యక్రమం లో మాజీ మంత్రి పొడపాటి చంద్ర శేఖర్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ లు ఇంతియాజ్ ఇసాక్, వెంకటేశ్వర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, డీసీసీబీ చైర్మన్ వెంకటయ్య, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, ఎంపీపీ సుధాశ్రీ, హన్వాడ ఎంపీపీ బాలరాజు , మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, హన్వాడ మండల్ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, సీనియర్ నాయకులు ఆంజనేయులు, కృష్ణమోహన్, రమణ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, కొండా లక్ష్మయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

డమ్మీ మాజీ చైర్మన్ డబ్బా మాటలు వద్దు

- కౌన్సిలర్ ఆనంద్ గౌడ్

మహబూబ్ నగర్ : మహబూబ్‌నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ కూరముని నరసింహులు డమ్మీ చైర్మన్ పనిచేసిన నువ్వు డబ్బా మాటలు మాట్లాడొద్దని కౌన్సిలర్ ఆనంద్ గౌడ్ అన్నారు. మంగళవారం తన నివాస గృహంలో అవిశ్వాస తీర్మానంలో పాల్గొన్న కౌన్సిలర్లతో కలిసి పత్రిక విలేకరులతో మాట్లాడారు. గత మాజీ మంత్రి పాలనలో మహబూబ్నగర్ మున్సిపాలిటీ నిధులను పక్కదారి పట్టించి అలంకార పనులు చేసి అవినీతికి పాల్పడ్డారని వారు ఆరోపించారు. ప్రతి కౌన్సిల్లో వాడు అభివృద్ధికి నిధులు ఇవ్వాలని అడిగిన మాజీమంత్రి ఏకపక్షంగా వ్యవహరిస్తూ మున్సిపల్ నిధులను చౌరస్తాల అలంకార పనులకు వాడుకోని కమిషన్లు తిన్నారని ఆరోపించారు.మాజీ చైర్మన్ కోరమని నరసింహులు ఏ రోజు ఆ పదవికి న్యాయం చేయలేదని ఎన్నిసార్లు అభివృద్ధి నిధుల గురించి పనుల గురించి చైర్మన్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మాకు ఇచ్చినట్లు మేము అమ్ముకున్నట్లు నిరూపిస్తే కౌన్సిలర్లకు రాజీనామా చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి పై అనవసర ఆరోపణలు చేస్తే ఊరుకోమని ఒక మంచి వ్యక్తి ఎమ్మెల్యేగా గెల్పొందడం మాకెంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.



పండ్ల తోటలకు ప్రోత్సాహం కరువు

- ప్రతి ఏటా తగ్గుతున్న సాగు విస్తీర్ణం
- ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు
- కానరాని ఉద్యానవన అధికారులు



నవ తెలంగాణ-
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వ్యవసాయ విస్తీర్ణం భారీగా పెరిగింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాధారణంగా 17 వేల ఎకరాలు ఖరీఫ్ లోఎనిమిది వేల ఎకరాలకు పైగా రబీ లో సాగు చేసేవారు. సాగునీరు రావడంతో 23 లక్షల ఎకరాలు వర్షాకాలంలో 10 లక్షల ఎకరాలు యాసంగిలో సాగు చేస్తున్నారు. ఆహారం వాణిజ్య పంటలతో పాటు పండ్లతోటల విస్తీర్ణం మాత్రం పెరగడం లేదు. వేసిన పంటలను సైతం రైతులు ధ్వంసం చేస్తున్నారు. 70 వేల మామిడి తోటల సాగు చేస్తున్నారు. రైతుల అవగాహన లోపం నిరాధరణ ప్రత్యేక పడిపోతున్న దిగుబడులు తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని ఉద్యానవన సాగుపై రైతులు వెనకడుగు వేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో పండ్ల తోట్ల సాగుకు అను కూలమైన వాతావరణం ఉంది. సమశీతోష్ణ మండలం సాగునీరు ఉండడంవల్ల ఉద్యానవన సాగు లాభదాయకంగా ఉంటుంది. ముఖ్యంగా మహబూబ్నగర్ మామిడి వెనిషన్ దేశంలోనే పేరు గలది. కొల్లాపూర్ బేనిషన్‌కు అంతర్జాతీయ ఖ్యాతి ఉంది. బత్తాయి బొప్పాయి జామ నిమ్మ అరటి సాగు సైతం బాగానే ఉంటుంది. రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం కావడం వల్ల ఉద్యానవనం పై దృష్టి సారించడం లేదు.

రైతులంతా కౌలు దారులే

జిల్లాలో పండ్లతోటలు నర్సరీ దశ నుండి కాపు తర్వాత సైతం కౌలుదారులే పంటలను సాగు చేస్తున్నారు. ఐదేళ్లు 10 ఏళ్లకు లీజుకు తీసుకొని కౌలు రైతులే మార్కెటింగ్ చేస్తున్నారు. ముఖ్యంగా మామిడి తోటలను కౌలుకు తీసుకొని నాణ్యమైన దిగుబడి ద్వారా ఇతర రాష్ట్రాలు దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అయితే స్థానికంగా పండ్ల మార్కెట్ లేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొల్లాపూర్ పట్టణంలో ఫుడ్డు ప్రాసెస్ యూనిట్ ఏర్పాటు చేయాలని గతంలో ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాంత పండ్ల రైతులను దుస్తులు పెట్టుకొని ఆర్థికంగా చేయూత అందించేందుకు చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.

ప్రభుత్వ సహకారం కరువు

పండ తోటల సాగు విషయంలో వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించడం లేదు. ముఖ్యంగా పండ్ల తోట్ల సాగుకు అవసరమైన మొక్కల పంపిణీ నాణ్యమైన పొంగడాల విషయంలో ఏమాత్రం అవగాహన ఉండడం లేదు. ఏ భూమిలో ఎటువంటి విత్తనాలు వేయాలి జింకు లోపల నివారణకు ఏం చర్యలు తీసుకోవాలి తదితర వాటిని తెలియజేయడం లేదు. బ్యాంకుల సైతం పంట రుణాలు ఇవ్వడంలో వివక్ష కనపడుతున్నారు. ఒక విధానం అంటూ ప్రభుత్వం దగ్గర లేకపోవడం వల్ల ఆర్థిక సహాయం అందడం లేదు. పంటలలో భారీ నష్టం వస్తే నష్టపరిహారం సైతం చెల్లించడం లేదు. ప్రధానంగా గద్వాల కొల్లాపూర్ అచ్చంపేట నాగర్ కర్నూల్ మహబూబ్‌నగర్ లాంటి ప్రాంతాలలో పల్లెటూరు అధికంగా సాగు చేస్తున్నారు. అధికంగా సాగు చేస్తున్న ప్రాంతాలను గుర్తించి రైతులకు అవగాహన చేస్తే సాగు విస్తీర్ణం తినడంతో పాటు దిగుబడులు పెరుగుతాయని రైతు సంఘాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.

మహబూబ్ నగర్ జిల్లాలో సాగు నీటి పరిస్థితులు మెరుగుపడ్డాయి. కల్వకుర్తి జూరాల పథకాల ద్వారా పంట పొలాలకు సాగునీరు అందుతోంది. పుష్కలమైన సాగునీరు లభ్యతతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పండ్ల తోటల పెంపకానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. మామిడి, జామ,నేరేడు, బత్తాయి వంటి పంటలు సాగు చేస్తే దిగుబడులు అధికంగా ఉంటాయి. తెలంగాణ ప్రభుత్వం సాగు పంటలపై పెట్టిన దృష్టి పండ్ల తోటలపై పెట్టడం లేదని విమర్శలు వస్తున్నాయి. అనువైన వాతావరణం పండ్లతోటల సాగుకు ఆమోదయోగ్యమైన భూమి రైతులకు అవగాహన కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలమవుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానవనాలపై దృష్టి సారించి రైతులకు అవగాహన కల్పించాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

రైతులకు అవగాహన కల్పించాలి

నాగర్ కర్నూల్ జిల్లాలో ఉద్యానవనాలు అధికంగా ఉన్నాయి. ముఖ్యంగా కొల్లాపూర్ ప్రాంతం అచ్చంపేటలో బెనేశాన్ తోటలు ఉన్నాయి. అయితే కొంతమంది రైతులు అవగాహన లేక దిగుబడి రావడం లేదని కారణంతో పాటు ప్రభుత్వం నుండి సహకారం అందరం లేదని పండ్లతో చేస్తున్నారు. అందుకే పండ్ల తోటలు పెరగాల్సింది పోయి తగ్గిపోతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పండ్లతోటల రైతులకు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని కోరుతున్నాం.

శ్రీనివాసులు
రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్

ఎంపీగా గెలిపిస్తే రైల్వే లైన్ తీసుకొస్తా

- పాలమూరు మట్టి బిడ్డను ఆశీర్వదించండి
- విద్యార్థి దశ నుండే సామాజిక సేవకు కృషి
- కాంగ్రెస్ యువజన నాయకులు కొడిదల రాము

నాగర్ కర్నూల్ జిల్లా గుడ్లనరువ గ్రామానికి చెందిన నేను కూలి బిడ్డను. విద్యార్థి దశ నుండి బడుగు బలహీన వర్గాలకు సేవ చేయాలన్న తపన కలిగింది. 75 ఏళ్ల స్వతంత్ర దేశంలో నాగర్ కర్నూల్ జిల్లా కు రైల్వే అవకాశం రాలేదు. దేశంలోనే అత్యధికంగా వలసలు పోయే ఈ జిల్లాకు రైల్వే లైన్ లేకపోవడం వల్ల సామాన్య ప్రజలు వలస జీవులు ఇబ్బందుల పాలవుతున్నారు. మరీ ముఖ్యంగా రైల్వే లైన్ లేకపోవడం వల్ల పారిశ్రామికంగా ఈ ప్రాంతం వెనుకబడి ఉంది. అందుకే సమస్యల పరిష్కారం కోసం నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుంచి ఎంపీ అభ్యర్థిగా అవకాశమిస్తే ఈ ప్రాంత ప్రజలకు మరింత సేవ చేస్తానని కాంగ్రెస్ యువజన జిల్లా నాయకులు కొడిదల రాము ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నాగర్ కర్నూల్ టికెట్ ఆశిస్తున్న కొడిదల రాముతో నవ తెలంగాణ ముఖాముఖి.

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నవతెలంగాణ: మీ కుటుంబ వివరాలు తెలిపండి ?

రాము : మాది నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం గుడ్ల నర్వ గ్రామం. మాది రైతు వ్యవసాయ కుటుంబం. మా నాన్న వెంకటయ్య వ్యవసాయం పనులు చేసేవారు. అమ్మ లక్ష్మమ్మ ఇంటి పని చెలక పనులు చూసుకునేవారు. మా తోడు నలుగురు అన్నదమ్ములం ఒక చెల్లెలు ఉంది. నా తర్వాత శ్రవణ్ కుమార్ శంకర్ శ్రీనివాస్ అనంతరం రేణుక ఉన్నారు. మాది వ్యవసాయ కుటుంబం. మాకు ఐదు ఎకల పురం ఉంది. వ్యవసాయ పనులు చూసుకుంటూ నేను గ్రామంలో కూలి పనులకు సైతం పోయేవాడిని. ఇంటర్ తర్వాత గ్రామంలో ఉపాధి హామీ పనులు చేసే ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేశాను.

నవ : చదువు ఎలా కొనసాగింది ?

రాము : ఒకటి నుండి ఏడు వరకు గుడ్ల నర్వలోనే చదివాను. 8 '9 '10 టి హెచ్ ఎం హెచ్ ఎస్ పాలెంలోపూర్తి చేశాను.ఇంటర్ నాగర్ కర్నూల్ డిగ్రీని ఓపెన్ యూనివర్సిటీ ద్వారా చదివాను.

నవ : విద్యార్థి దశలో రాజకీయాలు ఏమైనా చేశారా ?

రాము : విద్యార్థి దశలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ తాలూకా అధ్యక్షునిగా పనిచేశాను. మాదిగలకు సమాన వాటా దక్కాలంటూ దండోరా ఉద్యమంలో పనిచేశాను. ఈ ప్రాంతంలో సతీష్ మాదిగ ఎమ్మార్పీఎస్ లో పనిచేస్తున్న సమయంలో నేను సైతం ఇక్కడ పనిచేశాను.

నవ : రాజకీయాలకు ఎందుకు రావాలనుకున్నారు ?

రాము : ఈ ప్రాంతంలో వెనుకబాటుతనం స్థానికేతరుల రాజకీయాలు చూస్తుంటే నాకు రాజకీయాలు చేయాలనే ఆలోచన వచ్చింది. మొదట 2006లో టీడీపీలో చేరాను. తెలుగు యువత ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ గా పనిచేశాను. జిల్లా కన్వీనర్ గా సైతం పనిచేసి అనేక కార్యక్రమాలు నిర్వహించాను. ఇప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో టీడీపీలో ఉంటూ కల్వకుర్తి టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ గా పని చేశాను. ఆ తర్వాత 2017 లో టీడీపీ నుండి కాంగ్రెస్ లోకి మారాను. రేవంత్ రెడ్డి తోపాటే నేను కాంగ్రెస్ పార్టీ లో చేరాను. ఆ తర్వాత నాగర్ కర్నూల్ యువజన పార్లమెంటు సెక్రెటరీ పని చేశాను. కరోనా సమయంలో సెక్రటరీగా ఉంటూ ఈ ప్రాంత బాధితులకు అనేక రకాలుగా సేవలు అందించారు. బియ్యం పండ్లు పాలు కూర గాయలు ఇలా రోగగ్రస్తులకు ఆర్థిక సహాయ సహకారాలు అందించాను.



నవ : ఇప్పుడు మీ లక్ష్యం ఏమిటి ?

రాము : ఎస్సీ నియోజకవర్గమైన నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీగా గెలవడం నా లక్ష్యం. గతంలో ఏ పార్టీ గెలిచినా స్థానికేతరులే. ఇక్కడ నుండి ఎవరు టికెట్టు అడగలేదు. అందుకే యువకుడిగా రాజకీయాలు తెలిసిన వాడిగా నాకు అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

నవ : ఎంపీగా గెలిస్తే ఎటువంటి అభివృద్ధి చేస్తారు ?

రాము : నేను ఎంపీగా గెలిస్తే మొట్టమొదట ఈ ప్రాంతానికి రైల్వే లైన్ కోసం కృషి చేస్తా. రైల్వే లైన్ వస్తే ఈ ప్రాంతం బాగా ఆర్థికంగా అభివృద్ధి అవుతుంది. పక్కనే అంతర్జాతీయ ఎయిర్పోర్ట్ ఉండి ఈ ప్రాంతంలో రైల్వే లైన్ లేకపోవడం విచారకరం. జిల్లా కేంద్రానికి వచ్చే రోడ్డులు నాలుగు లైన్లు ఏర్పాటు చేస్తాను. పారిశ్రామికీకరణతో పాటు ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీలకు నైపుణ్య శిక్షణ ఇస్తాను. ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక కారిడారుగా విత్తన హబ్బుగా ఏర్పాటు చేస్తాను.

నవ : మీ అభిరుచులు ఏమిటీ ?

రాము : మా ఇష్టమైన నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. నాకు ఆయన రాసిన రాజ్యాంగం అంటే మహా ఇష్టం. అంబేద్కర్ ఇష్టపడిన బ్లూ రంగు అంటేనే ప్రేమిస్తాను. విద్యార్థి దశలో నేటి వరకు క్రికెట్ ఆట అంటే మహా పిచ్చి. అమ్మ పాట ఆపరేషన్ దుర్యోధనలు అనే సినిమా ఇష్టపడతాను. శ్రీశైలం బాగా వెళ్లి వస్తుంటాను. నాన్ వెజ్ సంగీతం ఒంటిమిట్టపడతాను.

నవ : ప్రజలకు మీరు ఇచ్చే సూచనలు ఏమిటీ ?

రాము : ప్రజలు విజ్ఞులు. ఎప్పుడు ఎవరిని గెలిపించాలో వాళ్ళకి తెలుసు. తెలంగాణలో టిఆర్ఎస్ ను మట్టి కల్పించి కాంగ్రెస్ ను గెలిపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో సైతం అవే విజయాలు పునరావతం అవుతాయి. ముఖ్యంగా ఈసారి తలపండిన నాయకులు కాకుండా యువకులనే గెలిపించాలని కోరుతున్నాను.గెలిచిన తర్వాత మీకు అండదండగా ఉంటూ మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను.

IN THE COURT OF THE HON'BLE MACT-FAMILY COURT CUM III-ADDL.DISTRICT JUDGE AT:MAHABUBNAGAR
O.P.No. 420 of 2021

Between:
Kummera Ramaswamy and others ...Petitioners
And
Prathima Infrastructure Ltd,.Rep by p.Saikrishna and others ...Respondents

NOTICE

To
1.Prathima Infrastructure Limited,Rep.by p.Sai Krishna,Owner of the HF Deluxe Motor cycle bearing No.TS06ER3503 R/o H.No.2-87/1/A,Sri Ramanagar colony,Opp;Christhu Jyothi School,Christianpally,Mahabubnagar. ...Respondent No.1

Take notice that the above O.P.filed for compensation under 166 of M.V Act-1988,against you and others and it is posted on 12-02-2024 for your appearance,in person or through an advocate,in case you failed to appear before this Hon'ble Court on 12-02-2024 at 10;30 AM.the petition will be decided ex-parte.

"By the order of the Court"
J.Ravi Kumar
Advocate
Mahabubnagar
Cell No.9440567616.

గాంధీజీ చూపిన మార్గంలో పయనిద్దాం : ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ : గాంధీజీ చూపిన మార్గంలో మనందరం పయనిద్దాం అని మహ బూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం లోని గడియారం చౌరస్తా వద్ద గాంధీ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, మహిళా విభాగం అధ్యక్షురాలు వసంత, మాజీ అధ్యక్షురాలు అనిత, మీడియా సెల్ కన్వీనర్ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు గోనెల ఆంజనేయులు ,కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి వసంత గారు, మాజీ అధ్యక్షురాలు శ్రీమతి బెక్కరి అనిత , జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, లింగం నాయక్, లక్ష్మణ్ యాదవ్, రామచంద్రయ్య ధర్మాపూర్ నర్సింహారెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆవేజ్, రాములు యాదవ్,ప్రవీణ్ కుమార్, జగదీష్, సత్యం పాల్గొన్నారు.



విద్యలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచడమే తమ లక్ష్యం : ఎమ్మెల్యే



మహబూబ్ నగర్ : విద్యలో మహబూబ్ నగర్ జిల్లాను మొదటి స్థానంలో ఉంచడమే తమ లక్ష్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఐడిఓసి లో జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ తో కలిసి ఆయన పదవ తరగతి విద్యార్థులకు ఉద్దేశించి "ఎమ్మెల్యే విద్యా యాత్ర" పేరుతో రూపొందించిన డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీ రియల్ పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్య సిస్తున్న విద్యార్థు లకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద పిల్లలకు సైతం నాణ్యమైన విద్యను అందించాలన్న ఉద్దేశంతో డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ విధానంలో పాఠాలు బోధించడం వల్ల విద్యార్థుల స్మృతిలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు .స్వచ్ఛంద సంస్థలు, జిల్లా అధికారులు అందరి సహకారంతో మొదలుపెట్టిన ఈ కార్యక్రమాన్ని వచ్చే సంవత్సరం 8, 9 తరగతులు చదివే విద్యార్థులకు కూడా డిజిటల్ స్టడీ మెటీరియల్ ఇచ్చే ఏర్పాటు చేస్తామని అన్నారు .పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నాణ్యమైన విద్యకై ఇటీవల కాలంలో ప్రభుత్వం సైతం ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నదని అన్నారు. జిల్లాలో 100శాతం అక్షరాస్యత సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు, యునైటెడ్ వేస్ అకాడమీ సీఈవో భూషణ్, శేఖర్ ,రష్మి , 5 మంత్రా అకాడమీ సీఈఓ. కిరణ్, ధనరాజ్ ఏ ఎం ఓ బాలు యాదవ్, శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నవతెలంగాణ

మనసు తెలుగు దినపత్రిక

వనపర్తి

బుధవారం | జనవరి 31, 2024 | www.navatelangana.com

స్ఫూర్తి ప్రదాత గాంధీజీ వర్ధంతి



నవతెలంగాణ- పెబ్బేర్

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పెబ్బేరు పట్టణంలో 9వ వార్డులో ఉన్న గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సత్యం,అహింస అనే ఆదర్శాలను ఆయుధాలుగా చేసు కున్న మహనీయుని జీవితం సందేశం మాత్రమే కాదు మనందరికి దిక్సూచి అన్నారు. అదేవిధంగా అహింస వాదంతో వలసదాడుల చేరనుండి అఖండ భారతవానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని అందించి పోరాట మార్గాన్ని చూపిన శాంతి దూత జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు. కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు కార్వాకుల వెంకట రాములు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, సత్యనారాయణ , షకీల్,రాములు యాదవ్, ధూపం సర్వేశ్,సునీల్ ,వినయ్,రాజు , యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందజేత



నవతెలంగాణ- పెబ్బేరు

శ్రీ చౌడేశ్వరి దేవి జాతర సందర్భంగా పెబ్బేరు పట్టణంలో నిర్వహిస్తున్న టువంటి - 14 ఎడిషన్‌కు మెగా రెడ్డి చేతుల మీదుగా ఆర్గనైజర్ లకు క్రికెట్ కిట్టు వితరణ చేశారు.. మంగళ వారం పెబ్బేరు లని క్రికెట్ మైదానంలో క్రీడాకారులకు ఎమ్మెల్యే మెగా రెడ్డి క్రికెట్ కిట్ అందించారు. క్రీడలను స్నేహపూర్వక వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, భానుప్రకాశ్ రెడ్డి, రంజిత్ కుమార్, వెంకటేష్ సాగర్, బీరం రాజశేఖర్ రెడ్డి, రాములు యాదవ్, ఆర్గనైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆల అండదండలతో గ్రామాలాభివృద్ధి

- ప్రజాప్రతినిదులు,అధికారుల సేవలు మరువలేనివి
- పెండింగ్ పనులను పూర్తి చేయాలి
- సర్వసభ్య సమావేశంలో జెడ్పీటీసీ కృష్ణయ్య



నవతెలంగాణ - మదనాపురం

దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అండదండలతోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అన్నారు. మదనాపురం మండలంలోని ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీపీ జన్ను పద్మావతి అధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో మదనాపురంను మండల కేంద్రంగా ఏర్పాటు చేసుకున్న తరువాత మరికొన్ని గ్రామాలు కొత్త గ్రామ పంచాయితీలుగా ఏర్పడ్డాయని గుర్తు చేశారు.అలాంటి గ్రామాలకు ఎన్నో నిధులను అధికారుల చొరవతో కేటాయించి ,అన్ని వసతులను ఆల ఏర్పాటు చేశారన్నారు.అందుకు అధికారుల ప్రోత్సాహం,గ్రామాల ప్రజాప్రతినిధుల కృషి మరువలేనిదని సూచించారు. గోవిందహళ్లి,దంతనూర్,శంకరమ్మ పేట,నెల్విడి తాండ,నర్సింగపురం తదితర గ్రామాలకు మాజీ ఎమ్మెల్యే బీటీ రోడ్లను మంజూరు చేయించారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,వైస్ ఎంపిపి మూలమళ్ళ యాదమ్మ గోపాల్ రెడ్డి,తహసిల్దార్ అబ్రహాం లింకన్, ఎంపీడీఓనాగేందర్, అధికారులు,సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

- కార్యకర్తలను పరమార్శించిన మాజీ మంత్రి



వనపర్తి : వనపర్తి నియోజక వర్గానికి చెందిన హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రేవల్లి మండలం బండరావిపాకులకు చెందిన బాలస్వామి వనపర్తి మండలం అచ్యుతాపురానికి చెందిన తిరుపతయ్యను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గారు పరామర్శించి ఆందోళన వద్దు అని అండగా ఉంటానని అన్నారు. వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు పలు సూచనలు చేశారు.

ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు

- కుష్టు వ్యాది పట్ల జాగ్రత్తలు పాటించాలి
- ప్రతిజ్ఞ చేసిన అధికారులు,నాయకులు



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల కేంద్రంతో పాటు దుప్పల్లి తదితర గ్రామాల్లో మంగళవారం నాడు జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను నాయకులు,అదికారులు ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.వైద్య సిబ్బంది కుష్టు వ్యాధి పట్ల జాగ్రత్తలు పాటించాలని నిర్మూలనపై అవగాహన కల్పించారు.వ్యాధి లక్షణాలపై వివరించి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఎంపిపి జన్ను పద్మావతమ్మ,సర్పంచులు రామ్ నారాయణ,శివ శంకర్, హెల్త్ సూపర్వైజర్ ప్రమీల,ఏఎన్ఎం శ్రీదేవి,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

భూములను కలెక్టర్ పరిశీలన



నవతెలంగాణ- వీపనగండ్ల

వీప నగండ్ల.మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామ శివారులో ఉన్న భూములపై జిల్లా కలెక్టర్ తేజస్ నందలల్ పవర్ మంగళవారం విచారణ చేపట్టారు. గోపాల్ దిన్నె శివారులోని 357 సర్వే నెంబర్లు 351 ఎకరాల 36 గుంటల ప్రభుత్వ భూమిని కొన్ని సంవత్సరాల క్రితం గోపాల్దిన్నె, రంగవరం, పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన రైతులకు లావని పట్టా భూములు ఇచ్చారు అప్పట్లో కొంతమంది రైతులు భూములను చదును చేసుకుని పంట పొలాలు వేసుకోగా కాలక్రమమైన వర్షాభావ పరిస్థితుల వల్ల భూములను పొందిన రైతులు బ్రతుకుదురు కోసం వలస వెళ్లడంతో, అట్టి భూములను మరి కొందరు వెళ్లి ఇవి తమ భూములేనంటూ సాగు చేసుకోవడం జరుగుతుందని కొందరు రైతులు అధికారుల చుట్టూ తిరిగి సమస్య పరిష్కారం కాలేదు. మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, వనపర్తి ఆర్డీవో పద్మావతి భూముల పైకి వచ్చి రైతులతో మాట్లాడారు. పట్టాలు పొంది ఖాస్తు లో ఉన్న రైతులు తమ వద్ద ఉన్న పట్టాదారు పోస్ట్ పుస్తకాలు పట్టా సర్టిఫికెట్లను చూయించి పొలాలు చూయించాలని సూచించారు. తమకు పట్టాలు ఉన్న మరికొందరు దౌర్జన్యంగా తమ పొలాలను ఆక్రమించుకున్నారని పలు రైతులు కలెక్టర్ తో వాపోయారు. రెవెన్యూ అధికారులు రెండు రోజులపాటు ఇక్కడే ఉండి నిజమైన రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని, ప్రతి రైతు ఒరిజినల్ డాక్యుమెంట్స్ ను తాసిల్దారు వరలక్ష్మికి చూపించాలని, రికార్డులో ఉన్న ప్రకారం రైతులకు న్యాయం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో నయాబ్ తాసిల్దార్లు కురుమూర్తి, లక్ష్మీకాంత్, ఆర్ ఐ కురుమయ్య, ఎస్సై రవి ప్రకాష్, గోపాల్ దిన్నె సర్పంచ్ విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

అమరుల త్యాగధనులను స్మరించుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవ తెలంగాణ- వనపర్తి

స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన అమరుల ఆశయాల సాధన దిశగా పౌరులంతా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు.మంగళవారం (జనవరి 30) షహీద్ దివస్ సందర్భంగా స్వాతంత్ర్య కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రజావాణి హాల్లో అధికారులంతా రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశం కోసం, స్వతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవడమే కాకుండా వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమరుల త్యాగాలు ఎంతో గొప్పవని, వారి ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని అభివృద్ధి పథం లో తీసుకెళ్లడానికి ప్రతి పౌరుడు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, తిరుపతి రావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

జాతిపిత మహాత్మా గాంధీ ఆశయం మేరకు దేశాన్ని కుష్టు వ్యాధి రహితంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. మంగళవారం (జనవరి 30) కుష్టు వ్యాధి నివారణ దినోత్సవ(నేషనల్ యాంటీ లెప్రసీ డే) సందర్భంగా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతిపిత మహాత్మా గాంధీ ఆశయం మేరకు దేశాన్ని కుష్టు వ్యాధి రహితంగా తీర్చి దిద్దాలన్నారు. కుష్టు వ్యాధి గ్రస్థుల పట్ల వివక్ష చూపకూడదు అన్నారు. ఈ సందర్భంగా అధికారులంతా కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేసారు. కుష్టు వ్యాధి గురించి అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా, పలువురు కుష్టు వ్యాధితో బాధ పడుతున్న వారికీ పోషకాహర కిట్లను కలెక్టర్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, తిరుపతి రావు, డీ ఎం హెచ్ వో జయచంద్ర, డాక్టర్ సాయినాథ్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఇతర అన్ని జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయాలంటే సేవ చేయడమే

- పెబ్బేరు మండలంలో పలు అభివృద్ధి భవనాల ప్రారంభోత్సవాలు
- ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి



నవతెలంగాణ- పెబ్బేరు

తెలంగాణ తొలి, మాలి దశ ఉద్యమకారుడు జాతిపిత తెలంగాణ సిద్ధాంతకర్త కీర్తిశేషులు ప్రొఫెసర్ జయశంకర్ అని వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి అన్నారు. మంగళవారం పెబ్బేరు మండలంలోని పలు అభివృద్ధి భవనాల ప్రారంభోత్సవాలు, మండల పరిషత్ కార్యాల యంలో దాతలు సర్పంచుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. సర్పంచుల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో సర్పంచులను సన్మానించి ఎమ్మెల్యే ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తొలి, తుది దశ పోరాటంలో జయశంకర్ గారి పాత్ర మరువలేనిది అన్నారు. జయశంకర్ ను ఈ సందర్భంగా జాతీపితగా పోల్చారు. రాజకీయాలంటే సేవ చేయడమేనని ఎన్నో ఒడిదుడుకులను ఇబ్బందులను ఎదుర్కోవడమే కాక ప్రజలకు సేవ చేశామన్న సంతోషాన్ని కూడా పొందవచ్చు అన్నారు. మీరు పదవీకాలంలో చేసిన అభివృద్ధి పనులకు పెండింగ్లో ఉన్న బిల్లుల అన్నింటికీ రికార్డు చేసుకోవాలని బిల్లులు అందరికీ వచ్చేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సర్పంచి నుండి ఎమ్మెల్యే స్థాయికి వచ్చానని సర్పంచుల కష్టాలు తనకు తెలుసు అన్నారు. ప్రజలకు సేవ చేసిన వారిని ప్రజలు మళ్ళీ ఆదరిస్తారని అభివృద్ధి సేవ చేయని వారిని తిరస్కరిస్తారన్నారు. అభివృద్ధి విషయంలో పార్టీలకతీతంగా పనిచేస్తానని ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు. పెబ్బేరు పురపాలక కేంద్రంలోని అంబేద్కర్ భవన్, పాత పల్లి గ్రామంలోని వాల్మీకి భవనము, దళితవాడలో ఎమ్మెల్యే నిధులతో ఏర్పాటు చేసిన తాగునీటి బోరును మెగా రెడ్డి ప్రారంభించారు. సుగురు గ్రామంలో నూతన భవనాలను పెంచికలపాడు లో వాల్మీకి భవనాన్ని, జనం పల్లి లో పీర్ల చావిడిని, తోమాలపల్లిలో వాల్మీకి భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి, జెడ్పిటిసి పెద్దింటి పద్మా వెంకటేష్, వైస్ ఎంపీపీ కోట్ల బాలచంద్రారెడ్డి, సర్పంచులు బసవరాజు, గోవింద నాయుడు, రవీందర్ నాయుడు, రాజ వర్ధన్ రెడ్డి, జూదం వెంకటేష్, గట్టయ్య, రమాదేవి, అరుణ, కాంగ్రెస్ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ సాగర్, రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, దయాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అంచనా బడ్జెట్ ఏకగ్రీవం



నవ తెలంగాణ- వనపర్తి

వనపర్తి మున్సిపాలిటీకి సంబంధించి 2024-25 సంవత్సరానికి గానూ అంచనా బడ్జెట్ను మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమో దించింది. మంగళవారం వనపర్తి మునిసిపల్ కార్యాల యం లో బడ్జెట్ సమావేశం జరిగింది. మునిసిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ కమీషనర్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశం లోవనపర్తి మున్సిపాలిటీకి సంబంధించి 2024-25 సంవత్సరానికిగాను రూ.28.70 కోట్ల అంచనా బడ్జెట్ ను మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకొని మున్సిపాలిటీ అభివృద్ధి కి కృషి చేయాలన్నారు. అధికారులు సకాలంలో టాక్స్ లను సేకరించి ఆదాయం పై దృష్టి పెట్టాలని సూచించారు. అధికారులు బాధ్యతయుతంగా పని చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ లో ఉన్న సమస్యలు అన్ని వేగంగా దశల వారీగా పరిష్కరిచాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.. మునిసిపల్ లో ఉన్న సమస్యలు ఎక్కువగా ఉన్నాయని.. వచ్చే నెలలో చర్చించి ఒక్కొక్కటిగా సమావేశాలు పెట్టి చర్చించి పరిష్కారం దిశగా కృషి చేసుకోడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించలాన్నారు. రోడ్ల విస్తరణ పనులు కొనసాగించి, వనపర్తి ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్వీపింగ్ మెషిన్ కొనుగోలు, రిపేర్ అంశంలో తగు చర్యలు తీసుకోవాలని కమీషనర్ కు సూచించారు.

పట్టాలకు పొజిషన్ చూపాలని వినతి



నవతెలంగాణ- ఆత్మకూరు

పట్టాలకు పొజిషన్ చూపాలని ఆత్మకూరు పట్టణం మండల తహసీల్దార్ కార్యాలయంలో వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ రాజు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా. వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు మాట్లాడుతూ 2006 సంవత్సరంలో ఆత్మకూరు శివారులోని ప్రభుత్వ స్థలంలో 1200 మంది పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత 18 సంవత్సరాల క్రితం ఇచ్చిన పట్టాలకు నేటికీ అధికారులు పొజిషన్ చూపించకపోవడం సరైనది కాదని విమర్శించారు గతంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల పేదలకు అన్యాయం జరిగిందన్నారు. ప్రస్తుత కొత్త కాంగ్రెస్ పాలనలోనైనా పేదలకు న్యాయం జరుగుతుందని ఆశలు చిగురించాయని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పట్టాలు ఇచ్చిన పేదలందరికీ పొజిషన్ చూపి అక్కడే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చన్న, భారతీయుడు, కురుమన్న, ఇస్మాయిల్ ,తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు రెడ్ క్రాస్ చేయూత

వనపర్తి : వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల్ బుద్దారం గ్రామ నివాసి గొల్ల పరమేష్ పెంకుటిల్లు శిథిలావస్థలో ఉండి ఆర్థిక పరిస్థితి బాగలేని కారణంగా బాధిత కుటుంబానికి చేయూత అందించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశించడంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిత్యావసర సరుకులు వంట సామాగ్రి, పైకప్పుకు తర్పాలిన్ కవర్ అందజేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలామ్ పాష , పాలకవర్గ సభ్యులు గోనురు యాదగిరి, జిల్లా కోఆర్డినేటర్ ఆర్. రాజేందర్ కుమార్, వాలంటీర్ ఎం. డి. పాష తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చెయ్యడం చట్ట రిత్యా నేరం

నవతెలంగాణ- వనపర్తి

బాల్య వివాహాలు చెయ్యడం చట్ట రిత్యా నేరమని డీసీపీయూ సోషల్ వర్కర్ ఎం నరేందర్ అన్నారు. వనపర్తి జిల్లా పరిధిలోని పానుగల్ మండల కేంద్రంలోని మహిళ, శిశు సంక్షేమ శాఖ వనపర్తి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బుధవారం పెబ్బేరు ప్రాజెక్టు పరిధిలోని పానుగల్, అన్నారం సెక్టార్ మీటింగ్ లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో డీసీపియు సోషల్ వర్కర్ నరేందర్ ,ఆసియా బేగం, షాహిన్ బేగం, శ్రీ వాణి, సుమ,సలోని పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఎమ్మెల్యే హాజరు



నవతెలంగాణ- ఆత్మకూరు

వనపర్తి జిల్లా మక్తల్ నియోజక వర్గం అమర చింత మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే వాకిటీ శ్రీహరి పాల్గొన్నారు. కృష్ణంపల్లి చింతరెడ్డిపల్లిలో గ్రామ పంచాయతీ కార్యాల యాలను, మిట్ట నందిమల్ల గ్రామంలో అంగన్వాడీ కేంద్రం, చింత రెడ్డి పల్లి గ్రామంలో మహిళా సమైక్య భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి ప్రతినిధి ,కల్లుగీత రాష్ట్ర సంఘం చైర్మన్ కే నాగరాజ్ గౌడ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆయుష్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ నాయకులు విష్ణు, హనుమంతు ,లక్ష్మి కాంత్ రెడ్డి, జెడ్పిటిసి సరోజ వెంకటయ్య, ఎంపిటిసిలు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, వార్డు సభ్యులు ,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం ఎస్సై మురళి బదిలీ

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల ఎస్సైగా విధులు నిర్వహించిన మురళి మంగళవారం మరికల్ మండలానికి బదిలీపై వెళ్ళారు.స్థానిక పోలీస్ స్టేషన్లో జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అధ్వర్యంలో మండల,ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,నాయకులు ఎస్సై మురళికి వీడ్కోలు పలికి శాలువాలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ రెడ్డి, మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ,నాయకులు,యువకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



- మక్తల్ ఎమ్మెల్యే వాకిట శ్రీహరి

నవతెలంగాణ - మదనాపురం

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిట శ్రీహరి అన్నారు. మదనాపురం మండ లంలోని గోపన్ పేట గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులచే నిర్మించిన గ్రామపంచాయతీ,ఆరోగ్య ఉప కేంద్రం భవనాలను మంగళవారం స్థానిక సర్పంచ్ ఆంజనేయులుతో కలిసి ప్రారంభించారు.ఎంతో చొరవ తీసుకొని భవనాలను పూర్తి చేయించిన సర్పంచును కొనియాడారు.వనపర్తి జిల్లా కేంద్రంలోనే మొదటగా ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభం కావటం పట్ల ఆరోగ్య సిబ్బందిని,స్థానిక ప్రజా ప్రతినిదులను అభినందించారు.కార్యక్రమంలో ఎంపిపి పద్మావతమ్మ,జడ్పీటిసి కృష్ణయ్య యాదవ్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ,సర్పంచులు ఆంజనేయులు,శివశంకర్,డాక్టర్ భవాని రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ ప్రమీల,కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షులుగా రఫిక్.

నవతెలంగాణ - ఆత్మకూరు

కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు మున్సిపాలిటీ మైనార్టీ అధ్యక్షులుగా రఫిక్ ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా మొత్తం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, రాష్ట్ర కల్లు గీత సంఘం చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం తీసుకున్నారు. ఈ సందర్భంగా రఫీక్ మాట్లాడుతూ ఇట్టి అధ్యక్షులుగా నియమించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి నా వంతు సహాయ సహకారం అందిస్తానని మైనార్టీలకు అభివృద్ధికి కృషి చేస్తానని రఫిక్ పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూర్, అమరచింత మండలాల్లో నేడు అమరచింత 132/33 కెవి సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్ ఉన్నందున ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఆత్మకూర్, అమరచింత మండలాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయానికి విద్యుత్ వినియోగదారులు అందరు సహకరించగలరని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు

కార్మికులకు రూ.26వేలు అమలు చేయాలి

నవతెలంగాణ-కందనూలు

మున్సిపల్ కమిషనర్‌కి మంగళవారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఎం.శివశంకర్‌తో కలిసి మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏఐటీయూసీ నాయకులు కే.శేఖర్, ఎం.ఆంజనేయులు, బాలపీరు, దేశముని ఆంజనేయులు పాల్గొన్నారు.

టేబుల్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల కేంద్రంలో మంత్రి జూపల్లి క్యాంపు కార్యాలయంలో కొల్లాపూర్ యూనిట్‌కి సంబంధించిన టీఎన్‌జీఓ 2024 నూతన టేబుల్ క్యాలెండర్‌ని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓ జిల్లా సహాధ్యక్షులు పసుల సత్యనారాయణ యాదవ్, జిల్లా పంచాయతీ సెక్రెటరీల ఫోరం అధ్యక్షులు రాజు, కొల్లాపూర్ మండల అధ్యక్షులు జీకే వెంకటేష్, ఉపాధ్యక్షులు పి.ప్రేమ్‌చంద్, కోశాధికారి పి.నాగరాజు, డీసీ మెంబర్ టి.రామ్మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.విజయ్‌కుమార్, జాయింట్ సెక్రటరీలు జంబులయ్య, సభ్యులు బంగారయ్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

స్టాఫ్‌నర్స్ ఉద్యోగం సాధించిన యాపట్ల యువతి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని యాపట్ల గ్రామానికి చెందిన ఎండి.మహమూద్ కుమార్తె ప్రభుత్వ ఆరోగ్యశాఖలో ప్రభుత్వ స్టాఫ్ నర్స్ ఉద్యోగాన్ని సాధించి సత్తాను చాటింది. రేష్మ తండ్రి పాన్ డబ్బాను అమ్ముకొని బ్రతుకు కష్టంగా జీవిస్తూ ఇద్దరు కుమార్తెలను కష్ట సాధ్యంతో చదివించారని వారి కష్టానికి ఫలితంగా రేష్మ ప్రభుత్వ స్టాఫ్ నర్స్ ఉద్యోగాన్ని సాధించినందుకు తమ కష్టం వృధా పోలేదని రేష్మ తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. రేష్మ స్నేహితులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్ గూటికి ఇద్దరు బీఆర్ఎస్ కౌన్సిలర్లు

నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి మున్సిపాలిటీలో రాజకీయం రసవత్తరంగా మారింది. బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు కౌన్సిలర్లు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ గూటికి చేరారు. హైదరాబాదులోని క్యాంపు కార్యాలయంలో కౌన్సిలర్ రవీందర్, నేరటి పద్మ చిన్నలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, సంజీవ్ కుమార్, చిన్న రాంరెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, బాల్ రెడ్డి, సత్యనారాయణ, పడకండి వెంకటేష్, సురేష్ తదితరులున్నారు.

బాల్య మిత్రుని కుటుంబానికి చేయూత

పెద్దకొత్తపల్లి : మండలం పరధిలోని పెద్ద కార్పాములలో హైస్కూల్లో కలిసి చదువుకున్న 1992-93లో పదో తరగతి పూర్తి చేసిన మిత్ర బృందంలో ఒకరైన పిచ్చాచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బిచ్చాచారికి ఒక కుమారుడు కూతురు ఉన్నారు. విషయం తెలిసిన మిత్ర బృందం పదో తరగతి చదువుకు బిచ్చచారి కుటుంబానికి మేమున్నామంటూ పిచ్చాచారి కుటుంబానికి పదో తరగతి మిత్ర బృందం మృతుని ఇంటికి వెళ్లి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి రూ.75వేలు సమకూర్చి వారి కూతురుపై బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి వారికి బాండ్ అందజేసి స్నేహబంధం విలువను నిరూపించారు. భవిష్యత్‌లో కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు. అంతేకాక చదువుకున్న పాఠశాలలో బిచ్చచారి జ్ఞాపకార్థం బీరువాను బహూకరించారు. ఈ కార్యక్రమంలో జె.శ్రీనివాస్, శివారెడ్డి, రమేష్, శివాజీ, లోకేష్, శేఖరాచారి ఉన్నారు.

నేడు మైసమ్మ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని నాయనపల్లి గ్రామ శివారులో వెలసిన మైసమ్మ దేవత ట్రస్ట్ చైర్మన్‌గా బుడుగు శ్రీనివాసులు బుధవారం ప్రమాణ స్వీకారోత్సవాన్ని చేస్తున్నట్లు మైసమ్మ చైర్మన్ గొడుగు శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు.

డిగ్రీ విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నుల పంపిణి

కందనూలు : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ సైన్స్ కళాశాల, అవోపా నాగర్‌కర్నూల్ పట్టణ అధ్యక్షులు కోదండరాములు ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ వర్థంతి నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్‌లు,పెన్నులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు సర్పంచులకు సన్మానం

బిజినేపల్లి : మండల పరిషత్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు కలిసి గౌరవ ఎంపీపీ అధ్యక్షుల ఆధ్వర్యంలో బుధవారం 35 గ్రామ పంచాయతీలకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. కావున అందరూ సర్పంచులు, ఎంపిటిసిలు, కో-ఆప్షన్ సభ్యులు, జెడ్పిటిసిలు, మధ్యాహ్నం 12 గంటలకు ఎంపీడీవో కార్యాలయానికి చేరుకోవాలని అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత గ్రామ సర్పంచులకు, ఎంపిటిసిలకు, సమాచారం ఇవ్వాలని ఎంపీడీవో ఈ కృష్ణయ్య తెలిపారు.

ఆపదలోనే ఆదుకోవడం నా లక్ష్యం..

- హెడ్ కానిస్టేబుల్ వెంకోజి

ఊరుకొండ : ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా.. సమాజానికి తన వంతు ఎంతో కొంత మేలు జరగాలని సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని ఊరుకొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ వెంకోజి అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన ధార యాదయ్య గ్రామపంచాయతీ వర్కర్‌గా పనిచేసే ఈ మధ్యనే అనారోగ్యం తో బాధపడుతూ మృతి చెందిన విషయాన్ని స్థానిక ద్వారా తెలుసుకున్న హెడ్ కానిస్టేబుల్ తన వంతు సాయంగా 5వేల విలువ చేసే 50కేజీల సన్న బియ్యం, 5కేజీల మంచి నూనె, పప్పు, కారం, తదితర నిత్యావసర సరుకులు బయట కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పోలే భాస్కర్, శంకర్, రామస్వామి, అభిషేక్, అంజయ్య, బాలయ్య, రాములు పాల్గొన్నారు.

'ఎంపీ అభ్యర్థిగా కొడిదల రామును ప్రకటించాలి'

తెలకపల్లి : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్ అభ్యర్థిగా కొడిదల రామును ప్రకటించాలని నాగర్‌కర్నూల్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ కార్యదర్శి వారణాసి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్న కొడిదల రాముకు ఎస్సీ నాగర్‌కర్నూలు పార్లమెంటు అభ్యర్థిగా కాంగ్రెస్ టికెట్ ఖరారు చేయాలన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రేణు యాదవ్, ఎండి నిసార్, హనుమాన్, విక్రమ్ గౌడ్, యుగంధర్, సాయి, బంటి, భాను తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే నా ధ్యేయం : ఎమ్మెల్యే

ఊరుకొండ : ప్రజా సమస్యలను గుర్తించి తక్షణమే వాటి పరిష్కారానికి కృషి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని.. ప్రజా సంక్షేమమే నా ధ్యేయమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామంలో స్థానిక సర్పంచ్ దండోత్కర్ అనిత నాగోజీ అధ్యక్షతన నూతనంగా నిర్మించిన పల్లె దావఖానను ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఊరుకొండ మండల కేంద్రంలోని నేతాజీ చౌక్ ముందర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాదారం సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని డిఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అదేవిధంగా మండల పరిధిలోని రాచాలపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ గంగాపురం విజయమ్మ పాండురంగారెడ్డి అధ్యక్షతన నూతనంగా నిర్మించిన రైతు వేదిక భవనం, సెగ్రిగేషన్ షెడ్, పల్లె ప్రకృతి వనం, తదితర అభివృద్ధి పనులను ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ప్రజలు, డిఎన్ఆర్ యువసేన సభ్యులు, పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని వట్టెం గ్రామంలో అభ్యుదయ సేవా సంఘం చైతన్య యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలపై విద్యార్థులకు జిల్లా ఎక్సైంజ్ సీఐ ఏడుకొండలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ అమృత రెడ్డి ఎంపిటిసి తిరుపతిరెడ్డి ఉప సర్పంచ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
బుధవారం | జనవరి 31, 2024 | www.navatelangana.com

ప్రజల పక్షాన పోరాడే ప్రజా పత్రిక 'నవ తెలంగాణ' : ఎమ్మెల్యే



ఊరుకొండ : ప్రజలు సమస్యల వలయంలో చిక్కుకుంటే ప్రజల పక్షాన పోరాడే పత్రిక నవతెలంగాణ అని.. ఎలాంటి అవినీతి అక్రమాలనైనా ముందుండి వెలుగు తీసేది.. నిజాలను నిర్భయంగా రాసేది.. ప్రజా పత్రిక నవతెలంగాణ దినపత్రిక అని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు నవతెలంగాణ 2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న దినపత్రికలు.. అవినీతి అక్రమాలను.. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రచురించడంలో నవతెలంగాణ దినపత్రిక ముందంజలో ఉందన్నారు. నవతెలంగాణ అనుదినం జనస్వరంగా మరింత ప్రజాదరణ పొంది అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పరిపూర్ణం, డివిజన్ ఇంచార్జి లక్‌పతి, ఊరుకొండ నవతెలంగాణ విలేఖరి గువ్వ వరప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సర్వతోముఖాభివృద్ధికి జిల్లా యంత్రాంగం కృషి చేయాలి

- రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో సర్వతోముఖాభివృద్ధికి జిల్లా యంత్రాంగంతో పాటు ప్రజాప్రతిని ధులు కృషి చేయాలనీ రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. మంగళవారం పట్టణంలోని ఎస్‌జేఆర్ ఫంక్షన్ హాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ శాంతకుమారి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో నీటి పారుదల, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, ప్రొహిబిషన్, ఎక్సైజ్, అటవీ శాఖ, విద్యుత్, విద్యా శాఖ, వైద్య శాఖ, గనులు, భూగర్భ ఖనిజాలు, వ్యవసాయ వంటి దాదాపు అన్ని శాఖలపై సభలో చర్చించారు. అన్ని శాఖలపై చర్చ జరగటం పట్ల సభ్యులు హర్షం ప్రకటించారు. విద్యా శాఖపై చర్చ సందర్భం గా మంత్రి కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో, ప్రైవేట్ పాఠశాలలో నాణ్యమైన విద్య అందటం లేదన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కలిసి గ్రామానికో గురుకుల పాఠశాల స్థాయి విద్యను ప్రభుత్వ పాఠశాలలోనే అందించవచ్చున్నారు. ప్రజా ప్రతినిధులకు వచ్చే నిధులు, కలెక్టర్ నుండి కొంత నిధులు మిగిలినవి చందా వసూలు చేసి ప్రతి గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలలో ఉదయం 6 నుండి 9గంటలు, సాయంత్రం 4 నుండి 7గంటల వరకు ప్రభుత్వ ఉపాధ్యాయులకు అదనంగా ప్రైవేటుగా ఉపాధ్యాయులను నియమించి శారీరక వ్యాయామం, విద్యాను ఒక క్రమ ప్రకారం అందిస్తే ప్రతి గ్రామానికి ఒక గురుకుల పాఠశాల స్థాయి విద్యను అందించవచ్చున్నారు. విద్యా, వైద్యానికి తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ శాఖ సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన్ననూర్ నుండి వట్వర్లపల్లి వరకు ఉన్న విద్యుత్ కేబుల్ వెలాడుతు చాలాచోట్ల విద్యుత్ తీగలు తేలిపోయి షార్ట్ సర్క్యూట్ అయి ప్రమాదాలు జరుగుతున్నదని అచ్చంపేట ఎమ్మె ల్యే సభా దృష్టికి తెచ్చినందున కొత్తగా కేబుల్ మార్చడానికి ఎంత నిధులు అవసరమౌతాయనేది ప్రతిపాదనలు పంపించాలని అధికారిని ఆదేశించారు. గత 5-6 సంవత్సరాల్లో మంజూరు అయిన విద్యుత్ సబ్ స్టేషన్లు, ఇప్పటి వరకు పూర్తి అయిన వాటి వివరాలు, వ్యవసాయ బోరు బావులకు రైతులు కట్టిన డిడిలు ఎన్ని, ఎన్నింటికి కనెక్షన్లు ఇచ్చారు. పెండింగ్ వివరాలు, గ్రామాల్లో ఇళ్లపై నుండి వెళుతున్న విద్యుత్ లైన్ అలైన్మెంట్ మార్చవలసినవి ఎన్ని వాటికి నిధులు ఎంత కావా లి అనేది పూర్తి వివరాలు పెన్‌డ్రైవ్ ప్రజాప్రతినిధులు అందరికీ ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. వారం తర్వాత విద్యుత్ శాఖపై ప్రత్యేక సమావేశం నిర్వహింస్తామన్నారు. ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్యుత్ వంటి కీలక శాఖలపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించాలన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి గ్రామానికి బస్సుల సౌకర్యం కల్పించాలని విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి అవాంతరాలు లేకుండా చూడాలని రోడ్డు రవాణా శాఖ అధికారిని సూచించారు. దాదాపు అన్ని శాఖలపై చర్చ జరగటం అభినందనీయమన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ పలు శాఖలపై ప్రశ్నలను లేవనెత్తి పరిష్కారాలు చూపించారు. విద్యుత్ శాఖ చర్చ సందర్భంగా మన్ననుర్ నుండి వట్వర్లపల్లి వరకు విద్యుత్ కేబుల్ వేళ్లాడుతూ ఉండటం, అచ్చంపేట నుండి మద్దిమాడుగు వరకు ఒకే లైన్‌పై 5 సబ్ స్టేషన్లు ఉండటం తద్వారా మద్దిమడుగుకులో ఓల్టేజ్ ఏర్పడుతుందన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఇళ్ళపై నుండి విద్యుత్ తీగలు వెళ్తున్న వాటిని మార్చడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఎస్.ఈ విద్యుత్ శాఖను సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో 200 యూనిట్ల వరకు వినియోగదారులకు ఉచిత విద్యుత్తు పథకాన్ని వంద రోజుల్లో ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఎక్సైజ్ శాఖ చర్చ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపులను క్రమంగా నిషేధించే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. కిరణం షాపుల్లో సైతం బెల్ట్‌షాప్ నడుస్తుందని దానితో పాటు హైదరాబాద్ నుండి మాదకద్రవ్యాల సరఫరా అయి విద్యార్థులు, యువత బానిసలై జీవితాలు నాశనం చేసుకోవడమే కాకుండా నేరాల సంఖ్య పెరగడం, యాక్సిడెంట్లు అధికం కావడం వంటి అనర్థాలు జరుగుతున్నాయన్నారు. అందు వల్ల గుడుంబా, మాదకద్రవ్యాల సరఫరాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారిని ఆదేశించారు. అటవీ శాఖ చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూముల్లో తరతరాలుగా సాగులో ఉన్న వారిని గుర్తించి అర్హులైన వారందరికీ హక్కు పత్రాలు జారీ చేయాలని, రాయవరం, క్యాంప్ రాయవరం వంటి ప్రాంతాల్లో అర్హత లేని వారికి ఇప్పటికే ఇచ్చి ఉంటే వాటిని రద్దు చేయాలని సూచించారు. స్పందించిన కలెక్టర్ రాయవరం, క్యాంప్ రాయవరం ప్రాంతాల్లో అనర్హులకు ఎవరికి పోడు భూమి హక్కు పత్రాలు ఇవ్వలేదన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ ప్రకారం ఇది నిరంతర ప్రక్రియ అని, ఎవరైనా సరైన ఆధారాలు చూపించి దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. విద్యా శాఖ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్రాబాద్ మండలంలోని ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని, దీనిని అధిగమించడానికి హైదరాబాద్ లేదా ఇతర ప్రాంతాల నుండి ప్రైవేట్ ఉర్దూ ఉపాధ్యాయులను నియమించాలని వారికి అవసరమైన వసతి ఉచితంగా కల్పిస్తా మని విద్యా శాఖ అధికారిని సూచించారు. ఈ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న వైస్ జడ్పి చైర్మన్ బాలాజీ సింగ్ పలు అంశాలపై ప్రశ్నలు సంధించారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి రైతుల నుండి భూసేకరణ చేసిన భోకేష్ల రూ.37కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, ఇంకా సర్వే చేయాల్సిన సైతం చాలా ఉందని సభ దృష్టికి తీసుకొచ్చారు. రూ.37కోట్ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. మిషన్ భగీరథపై మాట్లాడు తూ రానున్న వేసవి కాలానికి అను గుణంగా గ్రామాల్లో, పట్టణాల్లో ఎక్కెడెక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించి తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ సమీక్ష సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడుంబా అమ్ముతూ, బెల్లం అమ్ము తూ పట్టు కున్న వారిని అరికట్టి వారికి ఉపాధి కల్పించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. చౌకధర దుకాణాలు లేని చోట కొత్తగా చౌకధర దుకాణాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. సర్వసభ్య సమావేశంలో జడ్పీటిసి, ఎంపిపి సభ్యులు, అధికారులకు పలు ప్రశ్నలు అడిగారు. సమావేశంలో కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కే.రాజేష్‌రెడ్డి, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, పదర మండల జడ్పిటిసి సభ్యులు రాంబాబు, అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, నాగర్‌కర్నూల్ జడ్పీటిసి శ్రీశైలం, తిమ్మాజిపేట జడ్పీటిసి ప్రతాప్‌రెడ్డి, కొల్లాపూర్ జడ్పీటిసి, అచ్చంపేట జడ్పీటిసి మంత్రియా నాయక్, జడ్పీటిసి సభ్యులు, ఎంపిపిలు, జిల్లా అధికారులు ఉన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి







నవతెలంగాణ-కందనూలు

సమాజంలో నేటి యువత మహాత్మా గాంధీ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకోవాలని, గ్రామస్థాయిలో ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా యువజన, క్రీడా శాఖాధికారి సీతారాం యువతకు పిలుపునిచ్చారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం తెలంగాణ గాంధీ స్మారక నిధి హైదరాబాద్, వాసవ్య రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ హైదరాబాద్, వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలవేసి నివాళులు అర్పించారు. సీతారాం మాట్లాడుతూ నేటి తరానికి యువత ముఖ్యపాత్ర వహిస్తుందని, మహనీయుల త్యాగఫలితంగా మనం స్వతంత్రంగా జీవిస్తున్నామన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. అలాగే విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వివేకానంద వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షులు జి.వి.రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండల అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి యుగంధర్ రెడ్డి, ప్రభాకర్, సాయిరెడ్డి, పాపి రెడ్డి సుదర్శన్ గౌడ్ విష్ణుమూర్తి, బాలస్వామి రావు, కృష్ణయ్య, నరేందర్ పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలోని పాలెం గ్రామంలో మహాత్మా గాంధీ 76వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోవిందు లావణ్య నాగరాజు, ఎంపీపీ పుష్పాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిన్న బీరయ్య, తీగల సువర్ణ, ఉప సర్పంచ్ చిక్కొండ్ర రాములు, వాసవి క్లబ్ అధ్యక్షులు గంధం వెంకటేశ్వర్లు, మాజీ ఉమ్మడి జిల్లా డియం అండ్ హెచ్‌ఓ డాక్టర్ గోపాల్, వాసవి క్లబ్ మెంబర్స్ వార్డు మెంబర్లు ఐల రవీందర్ రెడ్డి, సొప్పరి రాములు, దండు అరుణ, శంకర్, ఏఎన్ఎం గజవర్ధనమ్మ, మల్లిక, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని పెద్దకార్పాముల గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మాజీ జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ నాగపురి విష్ణు, పెద్దకొత్తపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు యాదవ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వజ్ర లింగం పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాగపూరి విష్ణు , సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు యాదవ్ , వజ్రలింగం సింగల్ విండో మాజీ చైర్మన్ జావీద్, నాగబాబు, సాయిలు, నీలా జగదీశ్, లక్ష్మి నరసింహ,రాజు, భాస్కర్ పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రం, పరిసర గ్రామాలలో మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వ హించారు. గాంధీజీ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్‌లో గాంధీజీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శివప్రసాద్, పాఠశాల డైరెక్టర్ ఎం.సువర్ణ మాట్లాడుతూ ప్రస్తుత సమాజం గాంధీజీ అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏ రమేష్ గౌడ్, రామస్వామి, విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన





నవతెలంగాణ-వంగూరు

మండలంలోని 27 గ్రామపంచాయతీలలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనపై వంగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు గ్రామపంచాయతీ ఆవరణంలో సభలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధి ప్రాథమిక దశ నుండి అంచలంచెలుగా ఏ విధంగా ఎదుగుతుందని అవగాహన కల్పించారు. ఇందుకుగాను ఆశ అంగన్వాడీ ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతి గ్రామపంచాయతీ నుండి సర్పంచి పంచాయతీ కార్యదర్శి సహకారంతో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్, పలు గ్రామపంచాయతీల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్(పెంట్లవెల్లి) : పెంట్లవెల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర)లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో మంగళవారం కుష్టు వ్యాధి నివారణపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల జిల్లా నాయకురాలు శివలీల మాట్లాడుతూ కుష్టు వ్యాధి ఉన్న వారిపై ఎలాంటి వివక్ష చూపరదుని, కుష్టు వ్యాధి లక్షణాలు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు వెంకటమ్మా, మమత, బక్క బీమమ్మ, ఉపాధ్యాయులు శ్రీధర్, అర్జున్ గౌడ్, సీఆర్పీ రాజేందర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : కుష్టు వ్యాధిని నిర్మూలించి కుష్టు రహిత సమాజాన్ని సాధిద్దామని ఏఎన్ఎం నిరంజనమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆలేరు గ్రామ ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ప్రాంగణంలో కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నిరంజన్ ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, మహిళా గ్రామ సమాఖ్య నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కార్మికులకు కొత్త వేతనాలు ఇవ్వాలి : సీపీఐ

నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఆస్పత్రి శానిటేషన్ భద్రత విభాగాల టెండర్ ప్రక్రియను పూర్తి చేసి తక్షణమే కార్మికులకు కొత్త వేతనాలు అందించాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల్ నరసింహ నేతృత్వంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బిజ్జా శ్రీనివాస్, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీపతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ.మధుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం : ఎమ్మెల్సీ

కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ దేయ్యమని టెండర్స్ ప్రక్రియపై అధికారులతో చర్చించి తక్షణమే పూర్తి చేస్తామని ఎమ్మెల్సీ కె.దామోదర్ రెడ్డి హామీ ఇచ్చారు.

ఆంజనేయ స్వామి ఉత్సవ కమిటీ ఎంపిక..

ఊర్కొండ : నాగర్‌కర్నూల్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట శ్రీ అభయాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఉత్సవ కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయంలో అవినీతి లేని పాలన అందించాలన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు చింతల మనోహర్ రెడ్డి, నర్సిరెడ్డి, రమేష్ నాయక్, చుక్కాపురం అంజయ్య గౌడ్, మ్యాకల సువర్ణ, మొండేళ్ల అశోక్, పీ.గోపాల్, వట్టం వెంకటయ్య, పోలె లక్ష్మమ్మ, గుండ్లపల్లి అలివేల, కొమ్మగోని సంగప్ప గౌడ్, కప్పెర చంద్రయ్య, గుండమోని మల్లేష్, దత్తాత్రేయ శర్మ, అయ్యుబ్ పాష, మనోహర్ రెడ్డి, రవి, సూరి, అశు, ఉన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే

కందనూలు : నాగర్‌కర్నూల్ మండలంలోని పెద్ద ముద్దునూర్‌లో రైతు వేదిక, శ్మశాన వాటిక, గోపాల కృష్ణ యాదవ సంఘం భవనం, ఎస్సీ కాలనీలో నూతన బోర్లు, బోర్ మోటార్లను ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వామి , ఎంపీటీసీ కృష్ణయ్య , రమణరావు పాల్గొన్నారు.



దేశ స్వాతంత్ర్యం కోసం అమరులైన వారిని స్మరించుకోవాలి : అదనపు కలెక్టర్

కందనూలు : దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన అమరుల ఆశయాల సాధన దిశగా పౌరులంతా కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం షహీద్ దివస్ సందర్భంగా స్వాతంత్ర్య కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నాగర్‌కర్నూల్ ఐడీఓసీ కలెక్టరేట్ కార్యాలయ ప్రజావాణి హాల్లో జిల్లాస్థాయి అధికారులు, సిబ్బంది 2నిముషాలు మౌనం పాటించి దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించి అమరులైన వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవడమే కాకుం డా వారిని స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, జిల్లా అధికారులు నర్సింగ్ రావు, సీతారాం, పత్యా నాయక్, శ్రీనివాస్ బాబు, కమలాకర్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెంట్లు జాకీర్ అలీ, కార్తీక్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన ఉండాలి

- అదనపు కలెక్టర్ కే.సీతారామారావు

ఓటర్లు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల(ఈవీఎం)పై అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ కే సీతారామారావు అన్నారు. ప్రజలకు ఈవీఎం యంత్రాలపై కలిగించడానికి ఈవీఎం యంత్రాలను ఈవీఎం గోదాముల నుండి ఈవీఎంలను తరలించే ప్రక్రియను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఓటరు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్ల గురించి తెలుసుకోవ డానికి అచ్చంపేట కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయాలతో పాటు నాగర్‌కర్నూల్ కలెక్టరేట్లో అవగాహన కేంద్రాలను రేపటి నుంచి అందుబాటులోకి తేనున్నట్లు ఆయన తెలిపారు. ఓటు వేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తామన్నారు. బుధవారం నుండి కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయంలో అవగాహన కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చున్నారు. అనంతరం మాక్ పోలింగ్ నిర్వహించి తాము వేసిన ఓట్లను పరిశీలించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెం డెంట్ జాకీర్ అలీ డిప్యూటీ తహసీల్దార్ రఘు, వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులు ఆయా తాహసిల్దార్లు పాల్గొన్నారు.

4
నవతెలంగాణ
జోగులాంబ-గద్వాల
బుధవారం | జనవరి 31, 2024 | www.navatelangana.com

అమరులకు ఘన నివాళి



జోగులాంబ గద్వాల : జనవరి 30 న అమర వీరుల సంస్మరణ దినోత్సం సందర్భంగా కలెక్టర్ బీ. ఎం సంతోష్ రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయ సమావేశం హాల్‌లో జిల్లా అధికారులతో కలిసి స్వాతం త్ర్య పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం జనవరి 30 వ తేదీన గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు.. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బారత స్వతంత్ర పోరాటంలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అమరులుగా నిలిచారని, వారి త్యాగాలను స్మరిస్తూ భావితరాలకు తెలియ జేయడం మన బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు అపూర్వ్ చౌహన్, చీర్ల శ్రీనివాసులు,ఏ ఓ బద్రప్ప, కలెక్టరేట్ సిబ్బంది , జిల్లా అధికారులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి



జోగులాంబ గద్వాల : బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ అఖిల భారత ప్రజా తంత్ర మహిళ సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో గద్వాల డిపో అసిస్టెంట్ మేనేజర్ జోగామ్మకి మంగళవారం వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని గట్టు , ద రూరు,కేటీదొడ్డి , ఉపేరు, ఇటిక్యాల, అలంపూర్, మానవపాడు, ఉండ వల్లి మండ లాలతో పాటు మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు, పాఠశాలలు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బం దులకు గురవుతు న్నా రని, దీనికి తోడు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారని పేర్కొన్నారు. గట్టు మండలం బల్గేర గ్రామం నుంచి అయిజ మీదుగా అల్లంపూర్ వరకు వెళ్లే ప్రజలు సరిపడ బస్సులు లేక కర్ణాటక బస్సులను ఆశ్రయి స్తున్నరని, గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఉచిత బస్సు సౌకర్యం పొందలేక పోతున్నారని, జిల్లాల్లో వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించి, అద నపు బస్సులను పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అసిస్టెంట్ మేనేజర్‌కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సరస్వతీ , కాంతమ్మ, శివ లీల, పద్మ పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి

- జిల్లా కార్యదర్శి సునీత
- ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



జోగులాంబ గద్వాల : సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కమిటీ సమావేశం అధ్యక్షురాలు పద్మ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి యూనియన్ జిల్లా కార్య దర్శి సునీత మాట్లాడుతూ ఆశా వర్కర్లు 18 సంవత్సరాల నుంచి ప్రజలకు సేవలు అందిస్తున్నారని, గతంతో పోలిస్తే పనిగంటలు పని భారం పెరిగిందని, కానీ ఆశాలకు ఫిక్స్ వేతనం మాత్రం కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీగా ఆఫ్లైన్ ఆన్లైన్ పనులతో పాటు డెలివరీ కేసుల సందర్భంగా రెండు, మూడు రోజుల పాటు హాస్పిటల్ దగ్గరనే ఉండాల్సి వస్తుందని, మరోపక్క ధరలు పెరిగి కుటుంబ భారం పెరిగిపోయిందని వాపోయారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ఎన్ హెచ్ఎంకు బడ్జెట్లో నిధులు పెంచి కనీస వేతనం రూ.26 వేలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అలాగే ఈఎస్ఐ. పెన్షన్ రిటర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. అలాగే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేసి ధరల పెరుగుదలను నియంత్రించాలని అన్నారు. ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో ఆశా వర్కులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ , ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా నాయకురాలు సరస్వతి , సుజాత , కాంతమ్మ , చెన్నమ్మ , జయమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల విడుదల



గట్టు : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బాల కార్మికులుగా వద్దు.. మళ్లీ బడికి పోతామని పోస్టర్ కార్యక్రమాన్ని ఎం వీ ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ విజయ్ కుమార్ , జెడ్పీటీసీ బాషా శ్యామల హనుమంత నాయుడు, ఎంపీడీవో చెన్నై , తహసీల్దార్ , వైస్ ఎంపీపీ మేకల సుమతి, జిల్లా కో ఆప్షన్ మెంబర్ ఇమామ్ , సబ్ ఐ సీడీఎస్‌సుప్రవైజర్ కమలాదేవి పాల్గొని పోస్టర్లను విడుదల చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల కార్మికులు గట్టు మండలంలో రోజురోజుకు పెరుగుతున్నారని, కనుక 18 సంవత్సరాలు నిండిన తరువాతనే ఆడపిల్లలకు, 21 సంవత్సరం ఎండిన తర్వాత మగ పిల్లలకు మాత్రమే పెళ్లిళ్ల చేయాలని అన్నారు. గ్రామాలలో బాల కార్మికులకు పెళ్లిచేస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలోని ఫౌండే షన్ జిల్లా కన్వీనర్ సాయికుమార్ , మండల ఇన్చార్జి సదానందం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉర్సు ..

ధరూర్ : మండలంలోని నెట్టెంపాడు గ్రామంలో హజరత్ మహబూబ్ సుభానీ ఉర్సు సందర్భంగా గద్వాల జెడ్పీ చైర్ పర్సన్ సరిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నెట్టెంపాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు జెడ్పీ చైర్ పర్సన్ సరితకి స్వాగతం పలికి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గ్రామ నాయకులు జెడ్పీ చైర్పర్సన్, నాయకులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే



ఇటిక్యాల : గ్రామస్తుల సమిష్టి కృషితోనే గ్రామ అభివృద్ధి సాధ్యమ వుతుందని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. మంగళవారం మండలంలోని మునగాల గ్రామంలో సర్పంచ్ కొప్పుల విజయలక్ష్మి ఆధ్వర్యంలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం, షాదీఖాన భవన నిర్మాణాల కోసం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అలంపూర్ ఎమ్మెల్యే హాజరై గ్రామ పంచాయతీ కార్యాలయం, మైనార్టీల షాదీఖాన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయానికి రూ. 20 లక్షలు, షాదీ ఖాన నిర్మాణానికి రూ. 6 లక్షలతో నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొప్పుల లక్ష్మీనా రాయణ రెడ్డి, మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలలో విద్యార్థుల ప్రతిభ

ఇటిక్యాల : శ్రీ సరస్వతి హై స్కూల్ సీబీఎస్సీ స్కూల్ విద్యార్థులు ఈ నెల 27న హైదరాబాదులో జరిగిన మూడవ జాతీయస్థాయి కుంగ్‌ఫూ, కరాటే పోటీలలో పాల్గొని బంగారు, వెండి పథకాలు సాధించారు. 9వ తరగతికి చెందిన నందిని. బాలికల స్పారింగ్ విభాగంలో బంగారు పతకం సాధించింది. బాలుర స్పారింగ్ విభాగంలో రేవంత్ రెడ్డి బంగారు పతకాన్ని సాధించారు. కటాస్ విభాగంలో 7వ తరగతికి చెందిన హేమంత్, 6వ తరగతికి చెందిన నిత్యప్రియ ప్రథమ బహుమతి, 6వ తరగతి విద్యార్థి వైష్ణవి ద్వితీయ బహుమతి సాధించారు. విద్యార్థి కటాస్‌లో బంగారు పతకం సాధించిన 10వ తరగతి విద్యార్థి జగదీష్ , రక్షిత్ 6వ తరగతి స్పారింగ్‌లో బంగారు పతకం సాధించాడు.10వ తరగతి విద్యార్థి శివతేజ బంగారు పతకం సాధించాడు. శ్రీవర్షిత్ 8వ తరగతి బంగారు పతకం సింహసాధన్ 8వ తరగతి కటస్‌లో బంగారు పతకం సాధించాడు. గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులను వీరగోవర్ధన్ రెడ్డి , పాఠశాల కరస్పాండెంట్ వీర మధులిక రెడ్డి , డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , ప్రిన్సిపాల్స్ వెంకటేశ్వరరావు, నందిని కేని ఉపాధ్యాయులు,విద్యార్థులను అభినందించారు.



సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

- మానవపాడు మండల సమావేశంలో ఎమ్మెల్యే



ఉండవల్లి : ప్రజా సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అల్లంపూర్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయమని అలంపూర్ నియో జకవర్గ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. మంగళవారం మానవపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అశోక్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు ప్రజాప్ర తినిధులు సమన్వయంతో పని చేస్తే సమస్యలు పరిష్కారమ వుతాయన్నారు. మండలాన్ని అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు.. అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచుల పదవీ కాలం ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే విజయుడు సర్పంచులను పూలమల, శాలువాతో సత్కరించి వారి సేవలను కొని యాడారు. మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది స్థానిక ఎమ్మెల్యే విజయుడిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సోమన్న గౌడ్. డిప్యూటీ తహసీల్దార్ రాజ్య బేగం, ఎంపీడీవో రమణారావు, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు. పంచాయతీ కార్యదర్శులు , సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలం..

మన ఊరు.. మనబడి కార్యక్రమం కింద చేపట్టిన పనులు నాణ్యతగా లేకపోవడం వలన పై పెచ్చులు ఊడితున్నాయని ఎంపీటీసీ రోశన్న అధికారులను ప్రశ్నించారు. సమస్యలను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని గౌరవ ఎంపీటీసీలు అన్నారు. మానవపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అశోక్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ సమా వేశం సందర్భంగా సర్పంచులు ఎంపీటీసీలు పలు సమ స్యలపై అధికారులను ప్రశ్నించారు. ఎన్ని సభలు సమా వేశాలు నిర్వహించిన సమస్యలు పరిష్కరించడంలో అధి కారులు పూర్తిగా విఫలమయ్యారని వాపోయారు. కను కుంట్ల గ్రామంలో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని సరిచేయాలని సర్పంచ్ల సంఘం అధ్యక్షులు ఆత్మ లింగారెడ్డి కోరారు. మిషన్ భగీరథ లీకేజీలు ఏర్పడిన అధికారులు పనిచేయడం లేదని వైస్ ప్రెసిడెంట్ సోమన్నగౌడ్ అధికా రులను ప్రశ్నించారు. బోరవెల్లిలో లేఔట్లు ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీకి ఇవ్వాల్సిన 10శాతం భూమిని కబ్జా చేశారని సర్పంచు విధేయుడు సభ దృష్టికి తీసుకువచ్చారు. పలు సమస్యలపై ఎంపీటీసీలు ప్రశ్నిం చారు. స్త్రీ , శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే అంగ న్వాడీ సెంటర్లు పిల్లలకు సక్రమంగా భోజనాలు పెట్టకపోతే 155209 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తేనే సూపర్వైజర్ ఆస్రా మేడం తెలిపారు. మండలంలో జరిగే అభివృద్ధి పను లకు సంబంధిత పంచాయతీరాజ్ , ఇంజినీరింగ్ శాఖ ఏఈ అధికారులు లేకపోవడంతో పనులు కుంటుపడు తున్నా యని, త్వరలో అధికారులు రావచ్చని సంబంధిత అధికారి తెలిపారు. సర్పంచులకు రావాల్సిన బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, పదవీ కాలం పూర్తయినందున బిల్లులు చెల్లిం చేందుకు ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకో వాలని సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆత్మలిం గారెడ్డి కోరారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ సంద ర్భంగా వైస్ ప్రెసి డెంట్ సోమన్నగౌడ్, ఎంపీడీవో రమణారావు , సూపరింటెండెంట్ రామకృష్ణ, అధికారులు, డి ప్యూటీ తహసీల్దార్ షాషాద్బేగం, ఎంపీటీసీలు , సర్పంచులు , పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వాడీవేడిగా.. మండల సర్వసభ్య సమావేశం

- బిల్లులు చేయలేదని ఆగ్రహం • అప్పుల ఊబీలో సర్పంచులు





గట్టు : విద్య పై ప్రత్యేక దృష్టి సాధించాలని ప్రజాప్రతినిధులకు అధికారులకు ఎంపీపీ విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం గట్టు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ విజయ్‌కుమార్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో అధికారులు వారివారి శాఖలపై మాట్లా డారు. ఉపాధి హామీ పథకం కింద గుంతలు, రోడ్డుకిరువైపుల చెట్లు నాటిన వాటికి ఇప్పటివరకు బిల్లులు రాలేదని వివిధ గ్రామాల సర్పంచులు ఉపాధి హామీ అధికారులపై ఆంగ్రహం వ్యక్తం చేశారు. మరో రెండు రోజుల్లో తమ పదవీ కాలం ముగియనుందని, మేము చేసిన వాటికి ఇప్పటివరకు కూడా బిల్లులు రాకపోవడం చాలా దారుణమన్నారు. పరువుకుందు సర్పంచులు ఎంబిలు చేసిన ఆన్లైన్ ఎక్కించలేదని పలువురు అన్నారు. ఇలా ఉంటే మేము చేసిన పనులకు వేరే వాళ్ల దగ్గర అప్పుగా తీసుకొచ్చి పనులు చేయిస్తే ఇప్పటివరకు బిల్లులు రాక నానా ఇబ్బందులు పడుతున్నామని సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎంపీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలోని మరో 15 రోజుల్లో ఎండాకాలం ప్రారంభమవుతుందని, పంచాయతీ కార్యదర్శులు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలన్నారు. విద్య పై ఎంతో శ్రద్ధగా తీసుకోవాలని అన్నారు . విద్యలో మండలం వెనుక బడిందని వాపోయారు. గ్రామాలలో పాఠశాలలో పిల్లలు ఎక్కువగా ఉన్నా.. కానీ దానికి సరిపడా ఉపాధ్యాయులు లేరని, కనుక దీనిపైన ఒక నివేది కను తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని అన్నారు. గ్రామాలలోని పిల్లలు బడికి వెళ్లకుండా పొలం పనులకు, వలస వెళుతున్నారని, అలా కాకుండా గ్రామాల్లోని ఉన్న ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులకు మోటి వేషన్ చేసి వారిని పాఠశాలకు వచ్చే విధంగా చూ డాలని అన్నారు .అప్పుడే విద్యార్థి తల్లిదం డ్రులకు అర్థమవుతుందని అన్నారు. పిల్లలు చదివితేనే గ్రా మాలు, మండలం, జిల్లాలు బాగుపడ తాయని అ న్నారు .అంతేకాకుండా గ్రామాలలో ఉన్న పాఠశా లల్లో పంచాయతీ కార్యదర్శులు దృష్టి పెట్టి కనీసం వారానికి ఒక్కరోజైనా గ్రామంలో ఉన్న మున్సిపాలి టీలో వాళ్లని పాఠశాలను ఆవరణంలోని శుభ్రంగా ఉంచవలసిన బాధ్యత పంచాయతీ కార్యద ర్శుల పైన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బాసుశ్యామల హనుమంత నాయుడు, వైస్ఎంపీపీ మేకల సుమతి రామాంజనేయులు, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఇమామ్ సాబ్ , తహసీల్దార్ శ్రీని వాసులు , ఎంపీడీవో చెన్నయ్య , సూపర్వైజర్ కమ లాదేవి , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు ఘన సన్మానం..

గట్టు మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ విజయ్ కు మార్ అధ్వ ర్యంలో సర్పంచ్లకు వీడికోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎం పీపీ విజయకుమార్, జెడ్పీటీసీ శ్యామల హను మంతనాయుడు మాట్లాడుతూ 2019 నుంచి 2024 జనవరి వరకు సర్పంచులు కొనసాగారని, అంతేకాకుండా గ్రామాలు కూడా ఎంతో అభివృద్ధి జరిగాయని అన్నారు. గ్రామాలలోని ప్రజలతోపాటు అధికారులతో కలిసి మెలిసి ఉండి ఐదు సంవత్స రాలు తదితర అభివృద్ధి పనులు చేపట్టారని వివరి ంచారు. అనంతరం వారిని పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలోని వైస్ ఎంపీపీ మేఘాల సుమతీ రామాంజనేయులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచులు , జెడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీ ఆశయాలు కొనసాగించాలి

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని జాతిపిత , మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం చింతలపేటలోని గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ శాంతికి మార్గదర్శి గాంధీ అని , ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశాన్ని అహింసా మార్గంలో ఒకే తాటిపైకి తెచ్చి స్వాతంత్ర్యాన్ని అందిం చడంలో ప్రముఖ పాత్ర వహించి తన చివరి శ్వాస వరకు శాంతి, అహింసా మార్గాలను ప్రచారం చేశారని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యు న్నతికి కృషిచేసిన మహనీయుడని, గ్రామ పంచాయతీలు బాగుపడితేనే దేశం బాగుపడుతుందని గ్రామాలు అభివృద్ధి చెందాలని, స్వచ్ఛభారత్ ఆకాంక్షించారు.నేటి యువత గాంధీ ఆశయాలను కొనసాగించాలని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్ , వైస్ చైర్మన్ బాబర్, బీఆర్ఎస్ జిల్లా నేత గడ్డం కృష్ణారెడ్డి, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, పూడూరు కృష్ణ, నరహరి శ్రీనివాసులు, మహేష్ , గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నాగులు యాదవ్, రామకృష్ణ శెట్టి, భగీరథ వంశీ, కురుమన్న, రిజ్వాన్, మోబీన్ , కమ్మరి రాము, సుదర్శన్ , రామాంజనేయులు, దౌలన్న , నర్సింహులు, పరశురాముడు , గాంధీ , కృష్ణ, వెంకటేష్ , శ్రీ కుమార్, వీరేష్, రాజు, గద్వాల మండలం పార్టీ యూత్ అధ్యక్షుడు వేణు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గట్టు : గాంధీ 76వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం మండలకేంద్రంలోని గాంధీ చౌక్‌లో ఎంఈఓ కొండారెడ్డి గాంధీజీకి నివాళు లర్పించారు. హైదరాబాదులోని గాంధీ స్మారక నిధి వారు మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయం విద్యార్థులకు గాంధీ వర్ధంతి సంద ర్భంగా విద్యార్థినులకు గాంధీజీ జీవితం అనుసరణ విధానాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎంఈఓ మాట్లా డుతూ గాంధీజీ సత్యం ,అహింసతో భారతావనికి స్వాతంత్రాన్ని సాధించా ర న్నారు. లౌకికతత్వం ప్రజాస్వామ్య పరిరక్షణే కోసం గాంధీజీ అహర్ని శలు కృషి చేశారన్నారు. అనంతరం విద్యార్థినులకు మెమోంటోలు అంద జేశారు. బహుమతులు పొందిన విద్యార్థులు ఉమామహేశ్వరి , లలితా దేవి , అక్షయ , రమోల సుజాత, స్వాతి , గీత , మంగమ్మలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ ఎస్ ఓ గుంటి గోపిలత, వార్డ్ మెంబర్ కమ్మరి రమేష్, ఉపాధ్యాయులు రాజు సాగర్, జిన్ను నరసింహులు గౌడ్, అనురాధ యూత్ సభ్యులు నర్సింహులు గౌడ్, శాంతప్ప, జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



ఇటిక్యాల : జనవరి 30న భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటారు. గాంధీజీ అహింస సిద్ధాంతాన్ని భారతీయ ఆధ్యాత్మిక ఆలోచనా విధానంలోనూ, హిందు, బౌద్ధ, జైన, యూదు, క్రైస్తవ మతాల్లోనూ పలుమార్లు పేర్కొన్నారనీ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల చైర్ పర్సన్ వీర గోవర్ధన్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్పర్సన్ శ్రీ గోవర్ధన్ రెడ్డి , డైరెక్టర్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి , కరస్పాండెంట్ మధులిక రెడ్డి , ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు , నందిని కేని , ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



బాలికలకు విద్యాహక్కులు, జీవనశైలీలపై శిక్షణ

గట్టు : వాయిస్ ఫర్ గర్ల్స్ అనే ఎన్జీవో సంస్థ దిశ అనే పది రోజుల కార్యక్రమాన్ని స్థానిక గట్టు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠ శాలలో ఎస్ ఓ గుంటి గోపిలత ఆధ్వర్యంలో నిర్వహి స్తున్నారు. ఈ కార్యక్రమ సమన్వయకర్తగా వర్షిత , శిక్షకులుగా పూజ, హేమశ్రీలు వ్యవహ రిస్తున్నారు. ఈ పదిరోజుల క్యాంప్ లో బాలికలకు విద్య, హ క్కులు, ఆరోగ్యం, జీవనశైలీ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అంతేగాక ఆట పాటలతో బాలికలకు అన్ని విషయాల పట్ల ఆసక్తిని కల్పిస్తున్నట్లు వారు తెలిపారు.



బయటి మార్కెట్లో అమ్మిన ధర ప్రకారమే..

రైతులకు చెల్లింపులు చేయాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్
- బ్లాక్ మార్కెట్లో విత్తనపత్తిని విక్రయిస్తున్న ఆర్గనైజర్లు
- కంపెనీలు రైతులతో ఒప్పందాలు చేసుకోవాలి



జోగులాంబ గద్వాల/ ధరూర్ : జోగులాంబ గద్వాలనడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గొంగల్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులు అత్యధికంగా విత్తన పత్తిని సాగు చేస్తున్నారని, ఆయా కంపెనీలు నేరుగా రైతులతో కాకుండా మధ్యవర్తుల ద్వారా ఫౌండేషన్ సీడ్ ఇచ్చి సాగు చేయించిన పిదప రైతులతో సేకరించిన టువంటి విత్తనపత్తిని కంపెనీలకు ఇవ్వకుండా బయటి మార్కెట్లో ఎక్కువ రేటుకు అమ్ముకుం టు న్నారని, దీని ప్రకారమే.. రైతులకు చెల్లింపులు చేయా లని గొంగళ్లరంజిత్ కుమార్ అన్నారు. ఇట్లాంటి అక్రమాలకు ముగింపు పలకాలంటే రైతులతో ఒప్పందాలు చేసుకోవాలని పలుమార్లు విన్నవించిన ఇక్కడి ఆర్గనైజర్లు అధికార అండదండలతో యదే చ్ఛగా దోపిడీ చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం అధి కారిక పార్టీలోని కొంతమంది ఆర్గనైజర్లు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, వారిపై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎలాంటి జీవోటీ పరీక్ష నిర్వహించకుండగా బ్లాక్‌లో అమ్మడంతో ఈ విత్తనాలను కొని పంటను సాగు చేసిన రైతులు నష్టపోయే అవకాశాలు ఉన్నా య న్నారు. రా బోయే రోజుల్లో రైతులను పట్టి పీడి స్తున్న ఆర్గనైజర్ల దోపిడీపై నడిగడ్డ హక్కుల పోరాట సమితి పోరా డుతుందని అన్నారు. ఈ కార్య క్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌రాజ్, లక్ష్మన్న, సుదర్శన్, తిరుమలేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
5
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
బుధవారం | జనవరి 31, 2024 | www.navatelangana.com



న్యాయ చట్టాలపై అవగాహన

ఊట్కూ ర్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కొల్లూరు గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ దత్తాత్రేయ పాల్గొని మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థలో ప్రజలకు వారి హక్కులు, న్యాయ సంస్థల ద్వారా పరిష్కారాన్ని పొందడంపై, న్యాయాన్ని పొందడంలో న్యాయ పరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం, అమలు వంటి న్యాయ సేవా చట్టాలపై అవగాహన కల్పించారు. ముఖ్య ంగా రైతులు నిరంతరం తమ భూమి సాంద్రత పరీక్షలు చేయించు కోవాలని ఆ పరీక్ష అనంతరం వ్యవసాయ శాఖ సూచన మేరకు.. క్రిమి సంహరక మందులు వాడాలని అన్నారు. అదేవిధంగా పంట మార్పిడి పద్ధ తిని అవలంబించాలని ఆర్థిక లాభాలు తెచ్చే పంటలను పాటించాలని అన్నారు. రైతులు ముఖ్యంగా తమ ఆదాయ వనరుల పెంపుదల కోసం కోళ్ల పెంపకం గొర్రె పెంపకం లాంటివి చేపట్టాలని సూచించారు. భారత రాజ్యాంగంలో కూడా రైతు లకు సంబంధించిన ఆర్టికల్ ఉన్నదని, అదే విధంగా విత్తనాల చట్టం క్రిమిసంహారక మందుల చట్టం మరియు రూల్స్ రైతులకోసం ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వాలు రైతుల సాగుబడి ఖర్చుల కోసం రైతు బంధు, కిసాన్ సమ్మాన్ యోజన పథకాలు ఉన్నాయని కనీసం మద్దతులాంటి ఉన్నాయని, రైతులు వాటిని ఉపయోగించుకుని తాము అభివృద్ధి చెందాలన్నారు, నకిలీ విత్తనాలు, మందులు, రసీదులు, సాగు చేసే విధానం, రైతు బంధు, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ , రైతు చట్టాల వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అగ్రికల్చరల్ ఆఫీసర్ కూమారి నందిని, న్యాయవాదులు సూర్య ప్రకాష్ జి. సురేందర్, పార లీగల్ వాలంటీర్స్, సుకన్య అన్నమ్మ శారద అంగన్వాడీ టీచర్స్ హెల్త్ వర్కర్స్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదినం



ఊట్కూ ర్ : మక్తల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మక్తల్ పట్టణంలోని ఆయన నివాసంలో బీఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు చిట్టెం దంపతులను పూలమాలలతో సన్మానించి కేక్‌కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

మక్తల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా చిట్టెం దంపతులు మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ వర్ధంతిలో ఎమ్మెల్యే



ఊట్కూ ర్ : మండల కేంద్రంలో లయన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ సభ్యులు ఎల్కోటి జనార్దన్ రెడ్డి, నారాయణరెడ్డి , కే శంకర్, వసంత్ కుమార్ , ఎంపీటీసీ హనుమంతు , మల్లేపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను సన్మానించిన ప్రజాప్రతినిధులు



ఊట్కూర్ : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శితో పాటు కార్మికులకు స్థానిక సర్పంచ్ శాంతమ్మ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా వారు చేసిన సేవలను పనులను గుర్తించి సన్మానించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంజమ్మ వాడ మెంబర్ లు రాజు మణెమ్మ రామాంజనేయులు గ్రామస్తులు సురేష్ ఆర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

- ప్రభుత్వ వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు



ఊట్కూ ర్ : క్షయవ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని ప్రభుత్వ వైద్య అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు అన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆరోగ్య సిబ్బందిచే గ్రామ సచివాలయంలో క్షయవ్యాధి ప్రతిజ్ఞ , అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ భవానీ ,ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ పర్యవేక్షకులు మణిమాల నర్సింలు ఆరోగ్య కార్యకర్తలు సుజాత, కవిత, మహేశ్వరి ,మంజుల ఆశా కార్యకర్తలు గ్రామ పంచాయతీ కార్యదర్శి సుమరెడ్డి, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి



ఊట్కూర్ : వికలాంగుల కార్పొరేషన్ లో బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ నెంబర్ గా తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఊ ట్కూర్‌లో మక్తల్ నియో జక వర్గం శాసన సభ్యులు వాకిటి శ్రీహరిని మండల పరిధిలోని బిజ్వార్ గ్రామానికి చెందిన నాగేష్ గౌడ్ వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తాను చురుగ్గా పాల్గొనడం జరిగిందన్నారు గతంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో సీరియస్‌గా పాల్గొనడం జరిగిందన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీలో తన వంతు సేవ చేయడానికి వికలాంగుల కార్పొరేషన్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ నెంబర్ కమిటీ సభ్యునిగా అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు.

రెండు నియోజకవర్గాలలో తాగు నీరందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే



నారాయణపేట టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం నారా యణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మించెందుకు గాను సన్నాహాలు చేస్తుండడంలో భాగంగా మంగళవారం హైదరాబాద్‌లోని నీటిపారుదల శాఖ అధికారులతో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి సమావే శమయ్యారు.నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంపై అధికారులతో చర్చించారు. జిల్లాలో లక్ష ఎకరా లకు సాగునీరు, రెండు నియోజకవర్గలలో తా గునీరు అంది ంచడం కోసం ఎమ్మెల్యే అధికారులకు తగిన సూచనలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టకుండా నిర్లక్ష్యం చేసిందని, వెనుక బడిన ఈ ప్రాంతానికి సాగునీరివ్వకుండా ఇబ్బందులు పెట్టారని, కాంగ్రెస్ హయాంలో నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రారంభించి పూర్తి చేయుటకు అధికారులు అన్నిరకాల చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే

ఊట్కూర్ : అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయడం జరుగుతుందని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని నాగిరెడ్డిపల్లి వల్లంపల్లి కొత్తపల్లి గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేసుకోవాలని సూచించారు. అన్ని గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందేలా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజలు తమకు నేరుగా కలవాలని, తన ఇంటి తలుపులు ఎల్లప్పుడూ తెరిచి ఉంటా యన్నారు. గ్రామాలలో దశలవారీగా అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం సరిగా లేదని, మట్టిరోడు ఉండడంతో విద్యార్థులతో పాటు గ్రామస్తులకు వాహనదారులకు ఇబ్బందికరంగా మారిందని వెంటనే బిజ్వార్ నుంచి కొత్తపల్లి వరకు కొత్తపల్లి గ్రామం నుంచి ధన్వాడ వరకు బిటి రోడ్డు వేయించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందించి త్వరలోనే బీటీ రోడ్డు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. నూతన గ్రామపంచాయతీ భవనం పక్కన ఉన్న పెద్ద గుంతను పూడ్చాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో ఒక ఉపాధ్యాయ పోస్టు నియమించాలని, అంగన్వాడీ సెంటర్ కు సొంత భవనం కరువైందని, బీసీ కమిటీ భవనం మంజూరు చేయాలని మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని , గ్రామంలో సీసీ రోడ్లు అవసరం ఉన్నాయని తదితర అవసరాలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే స్పందించి నూతన గ్రామపంచాయతీ పక్కన ఉన్న గుంతను పూడ్చాలని ఎంపీడీవో రమేష్ కుమార్ కు సూచించారు. దశలవారీగా అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు అనంతరం ఆయా గ్రామాలలో ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు శాంతమ్మ స్వాతి , గోవింద్ గౌడ్, నర్సప్ప, చిన్న సూరయ్య గౌడ్ , ఎంపీడీవో రమేష్ కుమార్ పంచాయతీరాజ్ ఏఈ జగత్ చంద్ర , కాంగ్రెస్ నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి , ఎల్కోటి నారాయణరెడ్డి , ఎల్కోటి జనార్దన్ రెడ్డి , లింగం , మల్లెపల్లి అశోక్ , మోహన్ రెడ్డి , దత్తు , పగిడి మరి బస్వరాజ్ గౌడ్ , ఓబులాపూర్ సత్యనారాయణ రెడ్డి , కాంగ్రెస్ మైనార్టీ నాయకులు జలాల్ అర్పత్ ఓ బ్లాపూర్ ఉపసర్పంచ్ వెంకటేష్‌గౌడ్‌లతో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



నారాయణపేటటౌన్ : ఫిబ్రవరి 5న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాయణపేట జిల్లా కోస్గి పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. మంగళ వారం కోస్గి పట్టణ కేంద్రంలో హెలిప్యాడ్ ప్రాంతాన్ని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సీ. నారాయణ రెడ్డి, నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్, వికారాబాద్ ఎస్పీ ఎస్.కోటి రెడ్డి, నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ లింగ్యా నాయక్ లతో కలిసి పరిశీలించారు. సీఎం పర్యటన నేపథ్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ యోగేష్ గౌతమ్‌కు కలెక్టర్ సూచించారు. అంతకు ముందు కొడంగల్ లోని సీఎం (ఎమ్మెల్యే) క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ కలెక్టర్, ఆ జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన సంద ర్భంగా కొడంగల్ నియోజకవర్గంలో చేపట్టే వివిధ కార్యక్రమాలపై కలెక్టర్ చర్చించారు. ముఖ్యమంత్రి కొడంగల్ పర్యటనలో భాగంగా వెంకటేశ్వర స్వామి దేవస్థాన దర్శ నం, హెలి ప్యాడ్, పార్కింగ్, రాఘవేంద్ర గార్డెన్ లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ పర్యటనలో కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తాండూర్ ఆర్డీవో శ్రీనివాస రావు, డిఆర్డీవో లు గోపాల్ నాయక్, పిడి కృష్ణన్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, రెవిన్యూ, అర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, ఇతర శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జమ్ములమ్మ నూతన విగ్రహ ..
పునః ప్రతిష్ఠ , శోభాయాత్ర



ఊట్కూర్ : మఖ్తల్ పట్టణ ప్రజలకు ఆరాధ్య దైవమైన జములమ్మ ఆలయ పునర్నిర్మాణం పూర్తి కావడంతో కీ.శే. మనసాని రత్నమ్మ నరసింహ గుప్తా జ్ఞాపకార్థం నూతన ఆలయపనులు పూర్తి చేసి, అమ్మవారి ఆశీస్సులతో వేడుకలకు ముస్తాబై మంగళవారం ఉదయం వాసవీ ఆలయం దగ్గర పూజ నిర్వహించారు. అక్కడి నుంచి జములమ్మ విగ్రహాన్ని మక్తల్ పట్టణ పురవీధుల గుండా అంగరంగ వైభవంగా శోభయాత్ర కొనసాగింది. శోభాయాత్రలో భజన పాటలతో, డోలు మేళల తో అంబేద్కర్ చౌక్, ఆజాద్ నగర్ చౌక్, డోంగుల ఆంజనేయస్వామి దేవాలయం, నాగేశ్వర స్వామి దేవా లయం గుండా నూతన జములమ్మ దేవాలయం వరకు శోభయాత్ర కొనసాగింది, రేపటి నుండి 31వ తేదీన గోపూజ, జలాధివాసం, ఫిబ్రవరి 01వ తేదీన ధాన్యాదివాసం, శయ్యాదివాసం, ఫిబ్రవరి 02వ తేదీన జములమ్మ యంత్రం, విగ్రహ పున:ప్రతిష్టాపన, అనంతరం మహమంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ ఉంటాయని మనసాని వెంకటేష్ తెలిపారు , ఈ కార్యక్రమంలో దేవాలయ పునః నిర్మాణ దాత మనసాని వెంకటేష్, కట్ట సురేష్, కొత్త శ్రీనివాస్ గుప్త,భాస్కర్,బుచ్చయ్య, ఆళ్లగడ్డ శ్రీనివాస్ అందాల శీను, సక్లాపూర్ రఘు, భూత్పూర్ నర్సింలు, బాలాంజనేయులు, భజన భక్తులు దత్త నాగరాజ్, ఆశప్ప, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, లక్ష్మణ్, రాజు నర్సింలు, బాబు, బాలప్ప సరళ, మీరాబాయి, కొత్త విజయలక్ష్మి, సుజాత, పల్లవి, నాగమణి, పద్మ, మఖ్తల్ పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కలిసిమెలిసి అభివృద్ధి పనులు చేసుకోవాలి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఊట్కూ ర్ : అందరూ కలిసిమెలిసి అభివృద్ధి పనులు చేసుకోవాలని వీటి కోసం తన వంతు కృషి చేయడం జరుగుతుందని మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు మంగళవారం మండల కేంద్రమైన ఊట్కూ ర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మాంసం మార్కెట్ సముదాయం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముదాయం మంచిగా నిర్మించుకున్నారని హర్షం వ్యక్తం చేశారు నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం త్వరలోనే ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు వీటి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలవడం జరిగిందన్నారు సంగం బండ బ్యాక్ వాటర్ నుండి ఊట్కూ ర్ గ్రామ పెద్ద చెరువుకు నీరు నింపడం జరుగుతుందని అక్కనుండి జయమ్మ చెరువుకు అలాగే ఊట్కూ ర్ చుట్టుపక్కల గ్రామాల చెరువులకు నీళ్లు నింపడం జరుగుతుందన్నారు త్వరలో సమస్య పరిష్కారం అవుతుందన్నారు. మండలానికి శశ్యామలం మం డలగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు ఊట్కూ ర్ మండలంలోని రైతుల్లో ఆనందం చూడడానికి తన కృషి చేయడం జరుగుతుందన్నారు రైతులు బాగుపడాలని ఉద్దేశంతో పనిచేయడం జరుగుతుందన్నారు పం టలు పుష్కలంగా పండి రైతులందరూ బాగు పడాలన్నారు వర్షాకాలంలో పంటలు పండే విధంగా ఎల్లప్పుడూ పుష్కలంగా నీళ్లు ఉండి పంటలు పండే విధంగా చేయడం జరుగుతుం దన్నారు అనంతరం ఎమ్మెల్యే కు గ్రామ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి గ్రామ పెద్దలు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అశోక్ గౌడ్ ఊట్కూ ర్ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి ఎంపిటిసి హనుమంతు ఊట్కూర్ గ్రామ ఉపసర్పంచ్ ఇ బాబుల్ రహిమాన్ కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ రహిమాన్ పిఎసిఎస్ చైర్మన్ బాల్ రెడ్డి మాజీ ఎంపీపీ మణెమ్మ పంచాయత్ కార్యదర్శి సుమారెడ్డి కాంగ్రెస్ నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి లింగం ఎల్కోటి జనార్దన్ రెడ్డి ఎల్ కోటి నారాయణరెడ్డి మోహన్ రెడ్డి జలాల్ అర్పత్ మల్లేపల్లి అశోక్ పగిడి మారి బస్వరాజ్ గౌడ్ ఓబ్లా పూర్ సత్యనారాయణ రెడ్డి వెంకటేష్ గౌడ్ వివిధ పార్టీల నాయకులు నాసిర్ ఖాన్. సమీ. స్థానిక వార్డ్ మెంబర్ లు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- ట్రాఫిక్ పోలీసులు తిరుపతి, భగవంతు



నారాయణపేట టౌన్ : ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. ట్రాఫిక్ పోలీసులు జిల్లా కేంద్రంలోనీ సత్యనారాయణ చౌరస్తాలో మంగళవారం వాహనదారులకు, పెండింగ్ చాలాన్లపై, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు తిరుపతి, భగవంతు మాట్లాడుతూ వాహనాలకు పెండింగ్లో ఉన్న చలాన్లను ప్రభుత్వం కల్పించిన రాయితీ నేటితో ముగియనుండందున అందరూ సద్వినియోగం చేసుకోవాలని వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు సూచించారు. రోడ్డు భద్రతా మహోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రత నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు.

ప్రేరణ తరగతులను ప్రారంభించిన అదనపు కలెక్టర్



నారాయణపేట టౌన్ : బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని స్కిల్ సెంటర్ లో 10వ తరగతి బీసీ వసతి గృహ విద్యార్థులకు ప్రేరణ తరగతులను అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిట్టల్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ప్రారంభ సందేశం ఇస్తూ కష్టాన్ని ఇష్టంగా భావించి కాలాన్ని వృథా చేయకుండా ప్రణాళిక బద్ధంగ చదువుకొని అత్యధిక మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ కోసము 28 వేల రూపాయల బ్యాంకు చెక్కును వసతి గృహ విద్యార్థులకు విరాళంగా పిల్లి కంఢ్ల రామకృష్ణ ఉపాధ్యాయుడు వారి తల్లిదండ్రులు పిల్లికండ్ల జయశ్రీ వెంకట రాములు చేతుల మీదుగా అదనపు కలెక్టర్ సమక్షంలో జిల్లా బీసీ సంక్షేమ అభి వృద్ధి అధికారి కృష్ణమాచారి కి చెక్కును అందజేశారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థుల పై ప్రేమతో విరాళంగా ఇచ్చినందుకు అడిషనల్ కలెక్టర్ మ యాంక్ మిట్టల్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కృష్ణమాచారి కృతజ్ఞతలుతెలుపుతూ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ సుదర్శన్, విద్యార్థులకు 10వ తరగతి వార్షిక పరీక్షలో అత్యధిక మార్కులు సాధించడానికి ప్రేరణ కల్పిస్తూ మెళకువలు వివరించారు. వివిధ సబ్జెక్టుల నిష్ణాతులైన ఉపాధ్యాయులు జి హెచ్ ఎం రమేష్, పి.యాదగిరి, జి.క్రాంతి కుమారి, నర్సింగ్ రాజు, షేర్‌కృష్ణారెడ్డి చే అత్యధిక మార్కులు సాధిం చడానికి మెళకువలు వివరించారు. వసతి గృహ సంక్షేమ అధికారులు ఎండి మాసూమ్ మసూద్, రేణుక, మంజుల, మోయిజుద్దీన్, ముస్తఫా బీసీ వెల్ఫేర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కల్వకుర్తి ఎస్సైగా మాధవరెడ్డి

కల్వకుర్తి : కల్వకుర్తి ఎస్సైగా మాధవరెడ్డి నియమితులయ్యారు. నాగర్ కర్నూల్ ఏఆర్ లో పనిచేస్తున్న మాధవరెడ్డిని కల్వకుర్తి ఎస్సైగా బదిలీ చేస్తూ ఉన్న అధికారులు మంగళవారం ఆదేశాలు జారీచేశారు. ప్రస్తుతం ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న రమేష్‌ను నాగర్ కర్నూల్ ఏఆర్‌కు బదిలీ చేశారు. గత ప్రభుత్వం హయంలో ఎమ్మెల్యేల సిఫార్సు మేరకు బదిలీపై వచ్చి విధులు నిర్వహిస్తున్న అధికారులను బదిలీ చేస్తున్నారు. ఇందులో భాగంగానే నాగర్క ర్నూల్ జిల్లాలోఅన్ని మండలాలలో ఎస్ఐల బదిలీల ప్రక్రియ కొనసాగుతుంది.

విద్యార్థులకు సర్టిఫికేట్ల అందజేత



నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని మోడ్రన్ హైస్కూల్లో మంగళవారం ఇండియన్ అరిజన్ హయత్ మెడికల్ రిలీఫ్ ఫౌండేషన్ సహకారంతో నూర్జహాన్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్లో ఉచిత కంప్యూటర్ శిక్షణ పొందిన వారికి నిర్వాహకులు అమెరికాలో ఉంటున్న డాక్టర్ మొహమ్మద్ కుతుబుద్దీన్ చేతుల మీదుగా డిజిటల్ కంప్యూటర్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.2022-23 సంవత్సరంలో టాపర్స్ గా నిలిచిన విద్యార్థులను సత్కరించి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. భారత ప్రభుత్వం అందించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రానికి చెందిన కొండపన్ను శాలువా,మెమెంటోతో సన్మానించారు. పద్మశ్రీ అవార్డు రావడం చాలా సంతోషమని నారాయణపేట జిల్లాకు గర్వకారణం అని డాక్టర్ మహమ్మద్ కుతుబుద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో తమ యొక్క లక్ష్యాన్ని పూర్తి చేయాలని కోరారు. చిన్నతనంలోనే చదువుతున్న సమయంలో విద్యార్థులు తమ యొక్క లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎక్కడ ఉన్నావ్ మన భారతదేశ చరిత్ర దేశానికి ఆదర్శంగా నిలిచేలా ప్రతి విద్యార్థి పాటు పడాలని అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులతో కరచలనం చేస్తూ తన చిన్నతనం నాటి గుర్తులను తెలియపరుస్తూ ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. బీద విద్యార్థులకు తాను కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం తనకు సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి గోవిందరాజు, ప్రకాష్ (ఇండియన్ ఆర్మీ), మౌలానా డాక్టర్ సయ్యద్ అహ్మద్ హుస్సేనీ సజ్జద, డాక్టర్ ఖాసీం భాగనగరి, అబ్దుల్ రజాక్ బదురుద్దీన్, అడ్వకేట్లు అబ్దుస్ సలీం, అమిరొద్దీన్, సతీష్ గౌడ్, ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు మొహమ్మద్ ఖాసిం, మోడల్ స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ ఖాదీర్ సుండికే, మాడ్రన్ స్కూల్ అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బిజినెస్

ప్రయివేటు టెల్కోల వసూళ్ల ఎత్తుగడ..!

- 2జి, 3జి సేవల నిలిపివేతకు ప్రతిపాదనలు : ట్రాయ్‌తో సంప్రదింపులు
- 4జి, 5జితో రెవెన్యూ పెంచుకునే ప్రయత్నం
- బీఎస్ఎన్ఎల్‌ను దెబ్బగొట్టే కుట్ర
- 25 కోట్ల పైగా మందిపై భారం



న్యూఢిల్లీ : పేదలు, పెద్ద వయస్సు వాళ్లను పీక్కు తినడానికి ప్రయివేటు టెలికం కంపెనీలు ఎత్తుగడలు వేస్తున్నాయి. దేశంలో 2జి, 3జి సేవలను నిలిపి వేయాలని ఆ సంస్థలు చేస్తున్న ప్రయత్నాలే ఇందుకు నిదర్శనం. దీంతో మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్)ను దెబ్బగొట్టే ప్రక్రియను ముమ్మరం చేశాయని స్పష్టమవుతోంది. దేశంలో ఇంటర్నెట్ సేవలు వేగంగా విస్తరిస్తున్నాయి. టెల్కోలు 4జి, 5జి సేవలను పెంచుతున్నాయి. అయినప్పటికీ 2జి, 3జి సర్వీసులు వాడేవారు దేశంలో కోట్లాది మంది ఉన్నారు. గ్రామీణ ప్రాంతాలు, ద్వితీయ శ్రేణి పట్టణాల్లో కోట్లాది మంది పెద్దవాళ్లు, నిరక్షరాస్యులు ఇంకా ఫీచర్ ఫోన్లనే వాడుతున్నారు. అందులో 2జి సేవలనే వినియోగించుకుంటున్నారు. ఈ విభాగంలో బిఎస్ఎన్ఎల్ విస్తృతంగా వినియోగదారులను కలిగి ఉంది. కాగా.. 2జి, 3జి సేవలను పూర్తిగా రద్దు చేయాలని రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా టెల్కోలు తాజాగా టెలికం నియంత్రణ సంస్థ (ట్రాయ్)కు ప్రతిపాదనలు అందించాయి. దీనికి సంబంధించి కేంద్రం విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని కోరాయి. కాగా దీనిపై భారతీ ఎయిర్‌టెల్ మాత్రం తన అభిప్రాయాన్ని వెల్లడించలేదు. దేశంలో దాదాపు 25 కోట్ల మంది పైగా ఇప్పటికీ 2జి నెట్‌వర్క్‌ను వాడుతున్నారని అంచనా.

2జి, 3జి సేవలను పూర్తిగా నిలిపివేసేలా కేంద్ర ప్రభుత్వమే విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ జియో కోరింది. ఆ రెండు స్పెక్ట్రమ్‌లను మూసివేసినప్పుడే ప్రజలంతా 4జి, 5జిలోకి మారతారని పేర్కొంది. దీనివల్ల అనవసరపు నెట్‌వర్క్ వినియోగ భారం తగ్గుతుందని తెలిపింది. వివిధ రంగాల్లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో 5జి ఎకోసిస్టమ్‌తో యువతలో నైపుణ్యాలు పెంచుకోవడంతో పాటు తమ కలలను సాకారం చేసుకునేందుకు అవకాశాలను ఇస్తాయని జియో పేర్కొంది. ఇప్పటికీ దేశంలో 2జి నెట్‌వర్క్‌ను ఉపయోగించే వారి సంఖ్య భారీగా ఉందని వొడాఫోన్ ఇండియా పేర్కొంది. 4జి, 5జి సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ చాలామంది ఆ సేవలను వినియోగించుకోలేకపోతున్నారని తెలిపింది. 2జి సేవలను రద్దు చేస్తేనే 4జి, 5జికి అప్‌గ్రేడ్ అవుతారని పేర్కొంది.

గ్రామీణ ప్రాంతాల్లోని అనేక మంది ఇప్పటికీ ఫీచర్ ఫోన్లనే వినియోగిస్తున్నారు. 4జి, 5జి కోసం పేదలు స్మార్ట్‌ఫోన్‌కు మారాలంటే భారం పడనుంది. ఇప్పటికీ అనేక మందికి స్మార్ట్‌ఫోన్ ఆపరేటింగ్ కూడా తెలియదు. ఇలాంటి పరిస్థితుల్లో 2జి, 3జి సర్వీసులను పూర్తిగా రద్దు చేయాలని ప్రయివేటు టెల్కోలు ప్రతిపాదనలు చేయడమంటే ప్రజలపై ఆర్థిక భారం మోపడమేనని, వారిని దోచుకోవడమేనని నిపుణులు పేర్కొంటున్నారు. టెలికం కంపెనీలు తమ ఆదాయాలను పెంచుకోవడానికి వేస్తున్న పెద్ద ఎత్తుగడ అని విమర్శిస్తున్నారు. మరోవైపు 2జి విభాగంలో అత్యధిక మంది వినియోగదారులు కలిగి ఉన్న బిఎస్ఎన్ఎల్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్రలో ఇది ఒక భాగమని విశ్లేషిస్తున్నారు.

62 కొత్త మార్కెట్లలో ఐకియా డోర్ స్టెప్ డెలివరీ సేవలు

నవతెలంగాణ - హైదరాబాద్



ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన స్వీడిష్ ఓమ్నిచానెల్ గృహోపకరణాల రిటైలర్ ఐకియా, తమ ఈ-కామర్స్ డెలివరీలను మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లో వేల సంఖ్యలో పిన్ కోడ్లకు ప్రారంభించినట్లు వెల్లడించింది. ఐకియా స్టోర్ల వద్ద షాపింగ్ చేయడానికి సమీపంలోని నగరాలు, పట్టణాల నుండి వస్తోన్న వేలాది మంది కస్టమర్ల ఉత్సాహం, డిమాండ్, సందర్శనలను చూస్తూనే ఉన్నందున ఈ సేవల విస్తరణ జరిగింది. ఈ కొత్త కస్టమర్ మీటింగ్ పాయింట్లు 7,500కి పైగా చక్కగా రూపొందిన, సరసమైన, మంచి నాణ్యత, పనితీరు, స్థిరమైన గృహోపకరణ ఉత్పత్తులతో పాటు ఇంటి కోసం ఆచరణాత్మక పరిష్కారాలను అందిస్తాయి. కస్టమర్లు ఐకియా యాప్ని ఉపయోగించి తమకు ఇష్టమైన ఉత్పత్తులను కొనుగోలు చేయగలరు, బ్రాండ్ వెబ్సైట్ ఐకియా. ఇన్ ద్వారా లేదా దాని 'షాప్ బై ఫోన్' సహాయ సేవ ద్వారా ఆన్లైన్ ఆర్డర్ చేయవచ్చు.

ఎలీజీ క్యూఎస్ఈడి 83 సిరీస్ ఆవిష్కరణ

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలోని ప్రముఖ కన్స్యూమర్ డ్యూరబుల్ బ్రాండ్ ఎలీజీ ఎలక్ట్రానిక్స్ తన ఎలీ క్యూఎస్ఈడి (క్వాంటమ్ నానోసెల్ డిస్ప్లే) 83 సిరీస్ ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది హైదరాబాద్లో ఎల్ఈడీ తదుపరి తరం పరిణామం. విజువల్ ఎక్సలెన్స్, లీనమయ్యే వినోదం కోసం కొత్త ప్రమాణాన్ని సెట్ చేయడం, ఎలీజీ క్యూనెడ్ క్వాంటమ్ నానోసెల్ డిస్ప్లే 83 సిరీస్ ద్వారా సంపూర్ణ వీక్షణ అనుభవాన్ని అందించడం దీని ఉద్దేశం. హైదరాబాద్లోని క్రోమా కూకట్పల్లి స్టోర్లో దీన్ని లాంచ్ చేశారు. ప్రత్యేకంగా 55 క్యూఎస్ఇడి 83 మోడల్ను ఆవిష్కరించారు. ముఖ్య హాజరీలలో రీజనల్ బిజినెస్ హెడ్ శశికిరణ్ రావు, బ్రాంచ్ మేనేజర్ జీవన్ కొమ్మినేని ఉన్నారు.

కేరళలో పిపిపి-మోడల్ ఏటీఎల్ మొదటి వార్షికోత్సవం

నవతెలంగాణ - హైదరాబాద్

ఒప్పో ఇండియా, నీతి ఆయోగ్ భాగస్వామ్యంలోని అటల్ ఇన్నోవేషన్ మిషన్తో కలిసి, త్రిసూర్ జిల్లా కురియాచిరాలోని సెయింట్ పాల్స్ సీఈ హెచ్ఎస్ఎస్ పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ మోడల్ ఏటీఎల్ ద్వారా ఒక-ఏడాదిలో చేరుకున్న మైలురాయిని గుర్తుచేసుకునేందుకు గ్రాండ్ స్టూడెంట్ ఇన్నోవేషన్ షోకేస్ ను నిర్వహించింది. సెయింట్ పాల్స్, సమీపంలోని సముదాయాలలోని పాఠశాలల విద్యార్థులు గత ఏడాదిలో అభివృద్ధి చేసిన రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్, ర్యాపిడ్ ప్రోటోటైపింగ్ ప్రాజెక్టను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం సాధికారత, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న శ్రామికశక్తిని సృష్టించడం, యువతలో ఎంటర్ప్రెన్యూర్షిప్ మరియు నైపుణ్యాలను పెంపొందించడంపై భారత ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న అంశాలకు అనుగుణంగా ఉంది.

రుషీల్ డెకర్ లాభాల్లో 11% వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో రుషీల్ డెకర్ నికర లాభాలు 11.03 శాతం పెరిగి రూ.11.36 కోట్లుగా నమోద య్యాయి. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.10.23 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో రూ.210.31 కోట్లుగా ఉన్న నికర అమ్మకాలు.. గడిచిన క్యూ3లో 1.34 శాతం పెరిగి రూ.213 కోట్లుగా నమోదయ్యాయి. వచ్చే 3-4 ఏళ్లలో తమ ఎగుమతులను రూ.500 కోట్లకు చేర్చాలని నిర్దేశించుకున్నామని రుషీల్ డెకర్ లిమిటెడ్ సిఎండి కృపేష్ ఠక్కర్ పేర్కొన్నారు. తాము దీర్ఘకాల వృద్ధిపై దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు.

హిజాబ్ మా హక్కు



- రాజస్థాన్‌లో నినదించిన ముస్లిం బాలికలు
- బీజేపీ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలపై నిరసన

జైపూర్ : కొందరు విద్యార్థులు హిజాబ్ ధరించడం వల్లనే పాఠశాల వాతావరణం కలుషితమైపోయిందంటూ రాజస్థాన్‌లోని హవామహల్ ఎమ్మెల్యే, హిందూ మత బోధకుడు బాబా బల్ముకుంద్ ఆచార్య చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. దీనిపై జైపూర్‌లోని ఓ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ముస్లిం విద్యార్థినులు తీవ్ర నిరసన తెలిపారు. ఎమ్మెల్యే ప్రకటనను వారంతా ఖండిస్తూ హిజాబ్ ధారణ తమ హక్కు అని నినదించారు. ఎమ్మెల్యే వ్యాఖ్యపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ గంగాపోల్ ప్రాంతంలోని ప్రభుత్వ సీనియర్ సెకండరీ బాలికల పాఠశాల విద్యార్థినులు నిరసన ప్రదర్శన నిర్వహించారు.

'మేము ఏం ధరించాలో చెప్పడానికి ఆయన ఎవరు? మేము ఇక్కడికి చదువుకోవడానికి వచ్చాం. చదువుకుంటాం. ఆచార్య క్షమాపణ చెప్పే వరకూ నిరసన ఆపం. ఆయన ఎప్పుడూ ముస్లింలనే లక్ష్యంగా చేసుకుంటున్నారు.

కొన్నిసార్లు ముస్లింలు నడుపుతున్న మాంసం దుకాణాలను టార్గెట్ చేశారు. ఇప్పుడేమో హిజాబ్ మీద. పాఠశాలలో హిజాబ్ వద్దని ఇవాళ అన్నారు. హిజాబ్ ధరించి పాఠశాలకు రాకుండా రేపు మమ్మల్ని అడ్డుకోవచ్చు. పాఠశాలలో చదువుకుంటున్న ముస్లిం విద్యార్థులే ఆయన లక్ష్యం. హిజాబ్ ధరించడం మా హక్కు' అని వారు స్పష్టం చేశారు. కాగా జరిగిన ఘటనపై ఫిర్యాదు అందితే విచారిస్తామని పోలీసులు తెలిపారు. అయితే ఇప్పటి వరకూ ఈ విషయంపై ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు.

రిపబ్లిక్ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ఆచార్య అతిథిగా హాజరయ్యారు. ఆ సందర్భంగా ఆయన హిజాబ్ ధారణపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనిని సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. 'అసలు ఈ హిజాబ్ దేనికి సంబంధించింది? బాలికలకు వివాహం అయిందనడానికి అది గుర్తా?' అంటూ ఆయన ఉపాధ్యాయులను ప్రశ్నించారు. హిజాబ్ ధరించిన వారు శ్వాస తీసుకోగలరా అని కూడా అడిగారు. హిజాబ్ కారణంగా పాఠశాల వాతావరణం కలుషితమైపోయిందని చెప్పారు. పాఠశాలలో పర్యటించిన సందర్భంగా ఎమ్మెల్యే ఆచార్య భారత్ మాతా కీ జై, సరస్వతి మాతా కీ జై అంటూ నినాదాలు కూడా చేశారు. కొందరు విద్యార్థినులు తనతో గొంతు కలపకపోవడాన్ని గమనించి 'నాతో కలిసి నినాదాలు చేయవద్దని వారికి చెప్పారు' అని అన్నారు. ఆ తర్వాత జై శ్రీరాం అని కూడా ఆయన నినదించారు.

పాఠశాలలో వేర్వేరు డ్రస్ కోడ్లు ఎలా ఉంటాయని ఆచార్య ప్రశ్నించారు. ఇదే విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయులను అడిగానని చెప్పారు. రెండు సంవత్సరాల పిల్లల నుండి పదో తరగతి చదివే వారి వరకూ హిజాబ్ లేదా బురఖా ధరిస్తున్నారని తెలిపారు. ఆచార్య గత సంవత్సరం జరిగిన రాజస్థాన్ శాసనసభ ఎన్నికల్లో హవామహల్ నియోజకవర్గం నుండి తొలిసారిగా స్వల్ప మెజారిటీతో ఎన్నికయ్యారు.

అప్పటి నుండి ఆయన తన మాటలు, చేతల ద్వారా వార్తల్లో నిలుస్తున్నారు. గతంలో ఆయన మాంసం దుకాణాలను తనిఖీ చేశారు. అవన్నీ అక్రమంగా ఏర్పాటు చేసినవని, వాటిని తొలగించాలని అధికారులకు హుకుం జారీ చేశారు. ఛోటీ కాశీగా పేరుగాంచిన జైపూర్‌ను కరాచీ కానివ్వబోనని చెప్పారు. రాష్ట్రంలోని పీతావస్ గ్రామంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఓ వ్యక్తిపై దాడి చేశారని, అతనిపై ఉమ్మేశారని ఆచార్యపై ఆరోపణలు ఉన్నాయి.

మోడీ గ్యారెంటీ ఒక 'జుమ్లా'

- భారత్‌లో అసలైన సమస్య నిరుద్యోగం, ద్రవ్యోల్బణం
- అందుకే ఇజ్రాయెల్‌కు వెళ్లటానికి సాహసిస్తున్న యువత
- కేంద్రంపై ప్రియాంక గాంధీ ఆగ్రహం



న్యూఢిల్లీ : ఇజ్రాయెల్‌లో ఉపాధి కోసం భారత యువతను అక్కడకు తరలించే చర్యపై కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ సర్కారు తీరును తప్పుబట్టారు. ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, మోడీ గ్యారెంటీ అని చెప్పే మాటలు కేవలం ఒక 'జుమ్లా(అబద్ధపు హామీ)'గా ఆమె అభివర్ణించారు.

భారత్ ఎదుర్కొంటున్న అసలైన సమస్య నిరుద్యోగం, ద్రవ్యోల్బణమనీ, దీనికి బీజేపీ సర్కారు వద్ద పరిష్కారం లేదని ప్రియాంక అన్నారు. ఇజ్రాయెల్ దేశంలో పని కోసం కార్మికులను పంపటానికి నిర్వహించిన రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో ప్రజలు క్యూలో నిలబడిన ఒక వీడియోను ఆమె సామాజిక మాధ్యమం ఎక్స్‌లో షేర్ చేశారు.

" ఒకవేళ ఎక్కడైనా యుద్ధం అనేది జరిగితే.. తొలుత మనం అక్కడున్న మన పౌరులను రక్షించుకుంటాం. తర్వాత వారిని మన దేశానికి తీసుకొస్తాం. అయితే, యుద్ధవాతావరణంలో ఉన్న ఇజ్రాయెల్‌కు వెళ్లటానికి సాహసిస్తున్న వేలాది మంది యువతను ప్రభుత్వం కనీసం రక్షించటంలేదు. ఇది నేటి నిరుద్యోగ ఫలితమే" అని ప్రియాంక 'ఎక్స్' పోస్ట్‌లో హిందీలో రాసుకొచ్చారు. 'ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ', 'ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు', 'మోడీ గారి గ్యారెంటీ' అంటూ ఎన్నికల సమయంలో చెప్పే మాటలు కేవలం జుమ్లా అని ఆమె పేర్కొన్నారు. యువతకు వారి దేశంలో ఉద్యోగాలు రావటం లేదని ప్రశ్నించారు. " యుద్ధవాతావరణంలో ఉన్న ఇజ్రాయెల్‌కు యువతను పంపించటానికి భారత ప్రభుత్వం దేని ఆధారంగా అనుమతులు జారీ చేసింది? మన యువత జీవితాన్ని రక్షించే బాధ్యత ఎవరు తీసుకుంటారు?" అని ప్రియాంక ప్రశ్నించారు. భారత యువత ఇదంతా అర్థం చేసుకుంటున్నదని వివరించారు.

రేవంత్ చాలా ఈజీగా కేసీఆర్‌ని దించేశారు

- సీనియర్ నేత మోత్కుపల్లి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్‌ను దించేందుకు ఎంతో మంది ప్రయత్నించినా సాధ్యం కాలేదని కాంగ్రెస్ సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి చాలా ఈజీగా ఆయన్ను దించేశారని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలు అరికెల నర్సారెడ్డి, రామ్మోహన్‌రెడ్డితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. రేవంత్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడటంతో ప్రజలు ఆనందంగా ఉన్నారని చెప్పారు.

కేసీఆర్ నియంత పాలనను అంతమొందించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఓడిపోయిన తెల్లారి నుంచే కేటీఆర్ బయటకు వచ్చి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. సోనియా ఇచ్చిన తెలంగాణను తానే తెచ్చానని కేసీఆర్ డబ్బా కొట్టుకున్నారని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్ ఆస్తులపై విచారణ చేయించనుందని తెలిపారు.

మైనార్టీలపై కేటీఆర్ దొంగ ప్రేమ : ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

మాజీ మంత్రి కేటీఆర్ మైనార్టీలపై దొంగ ప్రేమ ఒలకపోస్తున్నారని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఎద్దేవా చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లా డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలకు ఏం చేశారని ప్రశ్నించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని భరోసా ఇచ్చారు.

ఇంద్రవెల్లి అమరుల కుటుంబాలతో రెండున సీఎం భేటీ

- మహేష్ కుమార్ గౌడ్ వెల్లడి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్


కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెడుతోంది. ఫిబ్రవరి రెండున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లిలో బహి రంగ సభ నిర్వహించి ఎన్నికల శంఖారావాన్ని మొగించనుందని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబాలతో సీఎం రేవంత్ భేటీ అవు తారని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభ వన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇంద్రవెల్లి స్థూపం వద్ద స్మృతివనం నిర్మిస్తామని నాడు హామీ ఇచ్చారని చెప్పారు. రేవంత్ ఆ మాట నిలబెట్టుకోబోతున్నారని తెలిపారు. అక్కడి నుంచే సీఎం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. దేవుడు, మతం పేరిట రాజకీయాలు చేసే బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు ఇంద్రవెల్లి సభ నాంది పలుకబోతోందని హెచ్చరించారు. కనీవినీ ఎరుగని రీతిలో బహిరంగ సభ ఉంటుందన్నారు.

మూడు కోట్లకు చేరువలో కోవిడ్ మరణాలు!



న్యూయార్క్ : కోవిడ్-19 కారణంగా మరణించిన వారి మరణాలపైన లండన్ నుంచి వెలువడే ఎకనామిస్ట్ మ్యాగజైన్ తాజా గణాంకాలను ప్రచురించింది. ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్ వల్ల చనిపోయిన వారి సంఖ్య 28.5మిలియన్లు అని ఎకనామిస్టు రాసింది. ఈ సంఖ్య 2023లో అధికారికంగా ప్రకటించిన 7మిలియన్ల కంటే 4.1రెట్లు ఎక్కువ. అమెరికాలో కోవిడ్ అక్టోబర్ మధ్యలో వేగవంతమై నూతన సంవత్సరం నాటికి శిఖరాగ్ర స్థాయికి చేరింది. గత మే నెలలో కోవిడ్ పబ్లిక్ హెల్త్ ఎమర్జన్సీ (పిహెచ్ఇ) ని బైడెన్ రద్దు చేయాలని నిర్ణయించిన తరువాత కోవిడ్ వల్ల సంభవించిన మరణాలను అధికారికంగా తక్కువచేసి చూపటం జరుగుతోంది. ఈ వారారంభంలో రోజుకు 10లక్షల కోవిడ్ ఇన్‌ఫెక్షన్లు ఉండగా అమెరికాలో కోవిడ్ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతున్నట్టుగా చూపిస్తున్నారు. తాజా కోవిడ్ వెల్లువలో గత మూడు నెలల కాలంలో 10కోట్ల అమెరికన్లకు కోవిడ్ సోకింది. ఇది అమెరికా మొత్తం జనాభాలో మూడవ వంతు. ఇలా కోవిడ్ సోకినవారిలో చాలామందికి గతంలో కోవిడ్ సోకిన చరిత్ర ఉంది. దీనితో వీరికి సుదీర్ఘ కాలం కోవిడ్ సోకే అవకాశం ఉంటుంది. అంతేకాదు కోవిడ్ పర్యవసానంగా వచ్చే గుండె జబ్బుల, ఇతర కోవిడ్ సంబంధిత ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుంది. ఈ అంచనాలను మిగిలిన ప్రపంచానికి వర్తింపజేసినప్పుడు నేడు ప్రపంచ వ్యాప్తంగా చెలరేగుతున్న జెఎన్-1 రకం కోవిడ్ వల్ల 100 నుంచి 200కోట్ల మందికి కోవిడ్ సోకి ఉంటుంది. అంటే రానున్న రోజుల్లో అనేక లక్షల మందికి దీర్ఘ కాలం కొనసాగే కోవిడ్ సోకే వీలుంటుంది. ఇలా కోవిడ్ మరలా మరలా సోకటంవల్ల గుండె జబ్బులు, మెటబాలిక్, న్యూరలాజికల్ సమస్యలు తలెత్తుతున్నాయనే ఆందోళన సర్వత్రావుంది. డెసెంబర్ నెలలో 10వేలమంది చనిపోయారని 2024లో పెట్టిన మొదటి పత్రికా సమావేశంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన విషయాన్ని మెయిన్‌స్ట్రీమ్ మీడియా పట్టించుకోవటంగానీ, ఈ ప్రమాదం పర్యవసానాలను గురించి హెచ్చరిం చటంగానీ చేయలేదు. కోవిడ్ మరణాల సంఖ్య వాస్తవ మరణాలను ప్రతిబింబించటం లేదని కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.

'ట్రంప్ గెలిస్తే పుతిన్‌తో అవగాహనకు వస్తాడు : చెక్ ప్రెసిడెంట్



న్యూయార్క్ : డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడయ్యే సాధ్యతవల్ల ఏర్పడే అననుకూల పర్యవసానాలను ఎదుర్కొనేందుకు ఐరోపా దేశాలు సంసిద్ధంగా ఉండాలని చెక్ ప్రెసిడెంట్ పీటర్ పావేల్ అన్నాడు. నవంబర్ లో జరిగే ఎన్నికల్లో రిపబ్లిక్ పార్టీ అభ్యర్థిగా ట్రంప్ గెలవటం జరిగితే ఆయన రష్యా అధ్యక్షుడు వ్లాడీమీర్ పుతిన్‌తో ఒక ఒప్పందానికి వచ్చే అవకాశం ఉంటుందని, అటువంటి ఒప్పందం ఉక్రెయిన్ కు గానీ, ఐరోపా కుగానీ ఏవిధంగానూ లాభసాటిగా ఉండదని 'రేడియో జుర్నల్' అనే రేడియో స్టేషన్ కి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూ లో పావేల్ హెచ్చరించాడు. "అమెరికాతోగల స్నేహ సంబంధాలను చెడగొట్టా లనిగానీ, మిత్ర దేశమైన అమెరికాకు సవాలు విసరాలనిగానీ నేను అనటం లేదు. అయితే అనేక సమస్యలను డోనాల్డ్ ట్రంప్ వేరే విధంగా అర్థం చేసుకుంటున్నాడన్న విషయాన్ని మనం వాస్తవ దక్పథంతో అంగీకరించాలి. ఒకవేళ ట్రంప్ గెలిస్తే మనం అమెరికా ప్రజల నిర్ణయాన్ని గౌరవించాలి. అదే సమయంలో మనం దానితోవచ్చే పర్యవసానాలను ఎదుర్కొనేందుకు సిద్ధపడాలి" అని పావెల్ స్పష్టం చేశాడు.

ప్రస్తుత అమెరికా అధ్యక్షుడైన జో బైడెన్ లాగానే డోనాల్డ్ ట్రంప్ కూడా ఈ సంవత్సరం నవంబర్ లో జరగనున్నఎన్నికల్లో అధ్యక్ష పదవికోసం పోటీపడుతున్నారు. తాను అధికారంలోగనుక ఉండివుంటే అసలు ఉక్రెయిన్ యుద్ధమే జరిగేది కాదని ట్రంప్ అనేక సార్లు చెప్పాడు. తనకు రష్యా, ఉక్రెయిన్ నాయకులతో సత్సంబంధాలున్నాయని ఆయన పదేపదే చెబుతుంటాడు. యుద్ధాన్ని ముగించేందుకు చర్చించటానికి తాను సరియైన స్థితిలో ఉన్నానని కూడా ఆయన చెబుతున్నాడు. అయితే ట్రంప్ తన శాంతి ఒప్పంద స్వరూపం ఎలా ఉంటుందో ఎప్పుడూ చెప్పలేదు. ట్రంప్ ధోరణి చాలా ప్రమాదకరంగా ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాడీమీర్ జెలెన్‌స్కీ అన్నాడు. జాతీయ భద్రతా ప్యాకేజీ కింద 106బిల్లియన్ల నిధుల ఆమోదం జరగకుండా రిపబ్లికన్లు అడ్డుపడ్డారు. దీనిలో 60బిల్లియన్లు ఉక్రెయిన్ కు అందించే సహాయం కోసం ఉద్దేశింపబడ్డాయి.

బీజేపీతో పొత్తు ఉండదు : అన్నా డీఎంకే

చెన్నయ్ : రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీతో ఎలాంటి పొత్తు ఉండబోదని అన్నా డీఎంకే తేల్చి చెప్పింది. గత సంవత్సరం ఆగస్టులోనే ఎన్డీఏ కూటమి నుండి అన్నా డీఎంకే బయటకు వచ్చింది. రెండు కోట్ల మంది పార్టీ కార్యకర్తల మనోభావాలను, ఆకాంక్షలను గౌరవించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. తాజాగా రాబోయే లోక్‌సభ ఎన్నికల్లోనూ బీజేపీతో ఎలాంటి పొత్తు ఉండదని ఆ పార్టీ నాయకుడు డి.జయకుమార్ చెప్పారు. లోక్‌సభ ఎన్నికల కోసం సీట్ల సర్దుబాటుపై వివిధ పార్టీలతో చర్చలు జరుగుతున్నాయని, దీనిపై సరైన సమయంలో ప్రకటన చేస్తామని ఆయన తెలిపారు.

సీట్ల సర్దుబాటుపై చర్చించేందుకు అన్నా డీఎంకే ఓ కమిటీని ఏర్పాటు చేసింది. దానితో పాటు ఎన్నికల ప్రచార కమిటీని కూడా నియమించింది. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై తన పార్టీ కంటే తనకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చుకుంటారని జయకుమార్ ఎత్తిపొడిచారు. 'ఎప్పుడూ జరగని విషయాలపై అన్నామలై ప్రకటనలు చేస్తుంటారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి ఆయన ఇలా చేస్తారు. అయితే ఈ ఎత్తుగడ ఫలించదు' అని అన్నారు.

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అన్నాదురైపై అన్నామలై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో బీజేపీతో సంబంధాలను అన్నా డీఎంకే తెంచుకుంది. '1950 ప్రాంతంలో మదురైలో జరిగిన ఓ కార్యక్రమంలో హిందూ విశ్వాసాలకు వ్యతిరేకంగా అన్నాదురై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. వీటిని స్వాతంత్ర్య సమరయోధుడు పశుంపన్ ముత్తుమర్లిగ తేవర్ వ్యతిరేకించారు' అని అన్నామలై వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు అన్నా డీఎంకేకు ఆగ్రహాన్ని కలిగించాయి. 1949లో అన్నాదురై డీఎంకేను స్థాపించారు. 1967లో తమిళనాడులో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మాజీ ముఖ్యమంత్రి ఎంజీ రామచంద్రన్‌కు ఆయన రాజకీయ గురువు. ఎంజీఆర్ 1972లో అన్నా డీఎంకేను ఏర్పాటు చేశారు.

ఈడీ ముందుకు తేజస్వీ

- ల్యాండ్ ఫర్ జాబ్ మనీలాండరింగ్ కేసులో ప్రశ్నించిన అధికారులు



పాట్నా : బీహార్‌లో రాజకీయ మార్పులు చోటు చేసుకున్న తర్వాత కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ విచారణలతో వేగం పెంచుతున్నది. రైల్వేలో ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కామ్ కేసులో సోమవారం బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఈడీ విచారించిన విషయం విదితమే. దాని తర్వాతి రోజే మంగళవారం నాడు లాలూ కుమారుడు, బీహార్ తాజా మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్‌ను దర్యాప్తు సంస్థ ప్రశ్నించింది. ఇదే కేసులో మనీ లాండరింగ్‌కు సంబంధించి ఈడీ అధికారులు ఆయనను విచారించారు.

ఉదయం 11.25 గంటలకు పాట్నాలోని ఈడీ కార్యాలయానికి తేజస్వీ చేరుకున్నారు. అక్కడ ఆయన మద్దతుదారులు ఈడీ, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు వినిపించారు. ఇదే కేసులో తేజస్వీని ఈడీ గతేడాది ఏప్రిల్‌లో ఎనిమిది గంటల పాటు విచారించింది. గతేడాది డిసెంబర్ 22న ఈడీ పంపిన సమన్లను తేజస్వీ పట్టించుకోలేదు. ఈ కేసులో లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఈడీ పది గంటల పాటు విచారించిన విషయం విదితమే.

15 మంది పీఎఫ్ఐ కార్యకర్తలకు మరణశిక్ష

తిరువనంతపురం : కేరళలో బీజేపీ నాయకుడు రంజిత్ శ్రీనివాసన్ హత్య కేసులో నిషేధిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ)కు చెందిన 15 మందికి మరణశిక్ష పడింది. ఈ మేరకు మావెలిక్కరల అడిషనల్ సెషన్స్ జడ్జి వి.జి శ్రీదేవీ ఆదేశాలు జారీ చేశారు. అయితే, ఈ తీర్పును కేరళ హైకోర్టు ధృవీకరించాల్సిన అవసరం ఉన్నది. రంజిత్ శ్రీనివాసన్ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర సెక్రెటరీగా పని చేశారు. 2021, డిసెంబర్ 19న అలప్పుజలోని తన ఇంటిలో రంజిత్ శ్రీనివాసన్ అతని భార్య, తల్లి, బిడ్డ ముందే దారుణ హత్యకు గురయ్యారు.

డాక్టర్ రెడ్డీస్‌కు రూ.1,379 కోట్ల లాభాలు

హైదరాబాద్ : ప్రముఖ ఔషధ ఉత్పత్తుల కంపెనీ డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీస్ 2023-24 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 10.6 శాతం వృద్ధితో రూ.1,378.9 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.1,237.90 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.6,789.80 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ3లో 6.6 శాతం వృద్ధితో రూ.7,236.80 కోట్లకు చేరింది. " మరో త్రైమాసికంలోనూ మేము ఇది వరకు ఎప్పుడూ లేని స్థాయిలో అమ్మకాల ప్రగతిని కనబర్చాము. కొత్త ఉత్పత్తుల ప్రగతికి తోడు అమెరికా మార్కెట్‌లో వ్యాపార వాటా పెరిగింది. యూరప్‌లోనూ కొత్త ఉత్పత్తులకు మద్దతు లభించింది. కీలక వ్యాపారాల బలోపేతాన్ని కొనసాగిస్తాం." అని డాక్టర్ రెడ్డీస్ కో ఛైర్మన్ జీవి ప్రసాద్ పేర్కొన్నారు. జనరిక్ ఉత్పత్తుల గ్లోబల్ వ్యాపారం 7 శాతం పెరిగి రికార్డ్ స్థాయిలో రూ.6310 కోట్లకు చేరింది. భారత్‌లో 5 శాతం వృద్ధితో రూ.1180 కోట్ల రెవెన్యూ చోటు చేసుకుంది. దేశంలో మూడు కొత్త బ్రాండ్లను విడుదల చేసినట్లు వెల్లడించింది.

డబ్బా కొట్టుకోవటం కాదు...

హామీలపై శ్రద్ధ చూపండి...

- కాంగ్రెస్‌కు మాజీ మంత్రి హరీశ్ సూచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చేయని పనులకు డబ్బా కొట్టుకునే బదులు ఎన్నికల హామీల అమలుపై శ్రద్ధ చూపాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సూచించారు. స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందించే ప్రభుత్వ కార్యక్రమం 'వంట అయినంక గరిటె తిప్పినట్టు' ఉందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నర్సుల ఉద్యోగాల భర్తీ ప్రక్రియను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేస్తే, అది తమ ఘనతగా కాంగ్రెస్ హడావుడి చేస్తుండటం దౌర్భాగ్యమని తెలిపారు.. ఫిబ్రవరి 1, 2024 న గ్రూప్ 1 నోటిఫికేషన్ వేస్తామన్న హామీ అమలు మరిచిన ఆ పార్టీ దాన్నుంచి దృష్టి మరల్చేందుకే ఇలాంటి ఆర్భాటాలు చేస్తున్నదని పేర్కొన్నారు.

ఉద్యోగ నోటిఫికేషన్లు ఎప్పుడు?

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం, ఏడాదిలోగా 2 లక్షల పోస్టులను భర్తీ చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. మొదటి క్యాబినెట్ సమావేశంలోనే ఆమోదించి, అభ్యర్థులకు ఎలాంటి అప్లికేషన్ ఫీజు లేకుండా, ఏడాదిలోపే అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ హామీనిచ్చిందని గుర్తుచేశారు. గతంలో ప్రారంభించిన నియామకాల ప్రక్రియను వాటి షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని వాగ్దానం చేసిందని గుర్తు చేశారు. ఆ పార్టీ చెప్పినట్టుగా ఫిబ్రవరి 1న గ్రూప్ 1 నోటిఫికేషన్, అలాగే ఏప్రిల్ 1న గ్రూప్ 2, జూన్ 1న గ్రూప్ 3,4 నియామకాలకు నోటిఫికేషన్, మార్చి1న పోలీసు సహా తరహా యూనిఫాం పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నర్సింగ్ ఆఫీసర్లకు శుభాకాంక్షలు.

స్టాఫ్ నర్సులుగా ఎంపికై బుధవారం నియామక పత్రాలు అందుకోబోతున్న అభ్యర్థులకు హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మన్ననలు పొందేలా అత్యుత్తమ సేవలందించి, ఉద్యోగంలో రాణించాలని ఆకాంక్షించారు. మొత్తం 7,094 స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు (ఎంహెచ్ఎస్సార్బీ)ని అభినందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నర్సుల సేవలను గుర్తించి, వారి గౌరవాన్ని మరింత పెంచేలా వృత్తి పేరును ఉన్నతీకరించిందని తెలిపారు.

బిజినెస్

ప్రయివేటు టెల్కోల వసూళ్ల ఎత్తుగడ..!

- 2జి, 3జి సేవల నిలిపివేతకు ప్రతిపాదనలు : ట్రాయ్‌తో సంప్రదింపులు
- 4జి, 5జితో రెవెన్యూ పెంచుకునే ప్రయత్నం
- బీఎస్ఎన్ఎల్‌ను దెబ్బగొట్టే కుట్ర
- 25 కోట్ల పైగా మందిపై భారం



న్యూఢిల్లీ : పేదలు, పెద్ద వయస్సు వాళ్లను పీక్కు తినడానికి ప్రయివేటు టెలికం కంపెనీలు ఎత్తుగడలు వేస్తున్నాయి. దేశంలో 2జి, 3జి సేవలను నిలిపి వేయాలని ఆ సంస్థలు చేస్తున్న ప్రయత్నాలే ఇందుకు నిదర్శనం. దీంతో మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్)ను దెబ్బగొట్టే ప్రక్రియను ముమ్మరం చేశాయని స్పష్టమవుతోంది. దేశంలో ఇంటర్నెట్ సేవలు వేగంగా విస్తరిస్తున్నాయి. టెల్కోలు 4జి, 5జి సేవలను పెంచుతున్నాయి. అయినప్పటికీ 2జి, 3జి సర్వీసులు వాడేవారు దేశంలో కోట్లాది మంది ఉన్నారు. గ్రామీణ ప్రాంతాలు, ద్వితీయ శ్రేణి పట్టణాల్లో కోట్లాది మంది పెద్దవాళ్లు, నిరక్షరాస్యులు ఇంకా ఫీచర్ ఫోన్లనే వాడుతున్నారు. అందులో 2జి సేవలనే వినియోగించుకుంటున్నారు. ఈ విభాగంలో బిఎస్ఎన్ఎల్ విస్తృతంగా వినియోగదారులను కలిగి ఉంది. కాగా.. 2జి, 3జి సేవలను పూర్తిగా రద్దు చేయాలని రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా టెల్కోలు తాజాగా టెలికం నియంత్రణ సంస్థ (ట్రాయ్)కు ప్రతిపాదనలు అందించాయి. దీనికి సంబంధించి కేంద్రం విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని కోరాయి. కాగా దీనిపై భారతీ ఎయిర్‌టెల్ మాత్రం తన అభిప్రాయాన్ని వెల్లడించలేదు. దేశంలో దాదాపు 25 కోట్ల మంది పైగా ఇప్పటికీ 2జి నెట్‌వర్క్‌ను వాడుతున్నారని అంచనా.

2జి, 3జి సేవలను పూర్తిగా నిలిపివేసేలా కేంద్ర ప్రభుత్వమే విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ జియో కోరింది. ఆ రెండు స్పెక్ట్రమ్‌లను మూసివేసినప్పుడే ప్రజలంతా 4జి, 5జిలోకి మారతారని పేర్కొంది. దీనివల్ల అనవసరపు నెట్‌వర్క్ వినియోగ భారం తగ్గుతుందని తెలిపింది. వివిధ రంగాల్లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో 5జి ఎకోసిస్టమ్‌తో యువతలో నైపుణ్యాలు పెంచుకోవడంతో పాటు తమ కలలను సాకారం చేసుకునేందుకు అవకాశాలను ఇస్తాయని జియో పేర్కొంది. ఇప్పటికీ దేశంలో 2జి నెట్‌వర్క్‌ను ఉపయోగించే వారి సంఖ్య భారీగా ఉందని వొడాఫోన్ ఇండియా పేర్కొంది. 4జి, 5జి సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ చాలామంది ఆ సేవలను వినియోగించుకో లేకపోతున్నారని తెలిపింది. 2జి సేవలను రద్దు చేస్తేనే 4జి, 5జికి అప్‌గ్రేడ్ అవుతారని పేర్కొంది.

గ్రామీణ ప్రాంతాల్లోని అనేక మంది ఇప్పటికీ ఫీచర్ ఫోన్లనే వినియోగిస్తున్నారు. 4జి, 5జి కోసం పేదలు స్మార్ట్‌ఫోన్‌కు మారాలంటే భారం పడనుంది. ఇప్పటికీ అనేక మందికి స్మార్ట్‌ఫోన్ ఆపరేటింగ్ కూడా తెలియదు. ఇలాంటి పరిస్థితుల్లో 2జి, 3జి సర్వీసులను పూర్తిగా రద్దు చేయాలని ప్రయివేటు టెల్కోలు ప్రతిపాదనలు చేయడమంటే ప్రజలపై ఆర్థిక భారం మోపడమేనని, వారిని దోచుకోవడమేనని నిపుణులు పేర్కొంటున్నారు. టెలికం కంపెనీలు తమ ఆదాయాలను పెంచుకోవడానికి వేస్తున్న పెద్ద ఎత్తుగడ అని విమర్శిస్తున్నారు. మరోవైపు 2జి విభాగంలో అత్యధిక మంది వినియోగదారులు కలిగి ఉన్న బిఎస్ఎన్ఎల్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్రలో ఇది ఒక భాగమని విశ్లేషిస్తున్నారు.

62 కొత్త మార్కెట్లలో ఐకియా డోర్ స్టెప్ డెలివరీ సేవలు

నవతెలంగాణ - హైదరాబాద్



ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన స్వీడిష్ ఓమ్నిచానెల్ గృహోపకరణాల రిటైలర్ ఐకియా, తమ ఈ-కామర్స్ డెలివరీలను మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లో వేల సంఖ్యలో పిన్ కోడ్లకు ప్రారంభించినట్లు వెల్లడించింది. ఐకియా స్టోర్ల వద్ద షాపింగ్ చేయడానికి సమీపంలోని నగరాలు, పట్టణాల నుండి వస్తోన్న వేలాది మంది కస్టమర్ల ఉత్సాహం, డిమాండ్, సందర్శనలను చూస్తూనే ఉన్నందున ఈ సేవల విస్తరణ జరిగింది. ఈ కొత్త కస్టమర్ మీటింగ్ పాయింట్లు 7,500కి పైగా చక్కగా రూపొందిన, సరసమైన, మంచి నాణ్యత, పనితీరు, స్థిరమైన గృహోపకరణ ఉత్పత్తులతో పాటు ఇంటి కోసం ఆచరణాత్మక పరిష్కారాలను అందిస్తాయి. కస్టమర్లు ఐకియా యాప్ని ఉపయోగించి తమకు ఇష్టమైన ఉత్పత్తులను కొనుగోలు చేయగలరు, బ్రాండ్ వెబ్సైట్ ఐకియా. ఇన్ ద్వారా లేదా దాని 'షాప్ బై ఫోన్' సహాయ సేవ ద్వారా ఆన్లైన్ ఆర్డర్ చేయవచ్చు.

ఎల్‌జీ క్యూఎస్ఈడి 83 సిరీస్ ఆవిష్కరణ

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలోని ప్రముఖ కన్స్యూమర్ డ్యూరబుల్ బ్రాండ్ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ తన ఎల్‌జీ క్యూఎస్ఈడి (క్వాంటమ్ నానోసెల్ డిస్ప్లే) 83 సిరీస్ ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది హైదరాబాద్లో ఎల్ఈడీ తదుపరి తరం పరిణామం. విజువల్ ఎక్సలెన్స్, లీనమయ్యే వినోదం కోసం కొత్త ప్రమాణాన్ని సెట్ చేయడం, ఎల్‌జీ క్యూనెడ్ క్వాంటమ్ నానోసెల్ డిస్ప్లే 83 సిరీస్ ద్వారా సంపూర్ణ వీక్షణ అనుభవాన్ని అందించడం దీని ఉద్దేశం. హైదరాబాద్లోని క్రోమా కూకట్పల్లి స్టోర్లో దీన్ని లాంచ్ చేశారు. ప్రత్యేకంగా 55 క్యూఎస్ఇడి 83 మోడల్ను ఆవిష్కరించారు. ముఖ్య హాజరీలలో రీజనల్ బిజినెస్ హెడ్ శశికిరణ్ రావు, బ్రాంచ్ మేనేజర్ జీవన్ కొమ్మినేని ఉన్నారు.

కేరళలో పిపిపి-మోడల్ ఏటీఎల్ మొదటి వార్షికోత్సవం

నవతెలంగాణ - హైదరాబాద్

ఒప్పో ఇండియా, నీతి ఆయోగ్ భాగస్వామ్యంలోని అటల్ ఇన్నోవేషన్ మిషన్తో కలిసి, త్రిసూర్ జిల్లా కురియాచిరాలోని సెయింట్ పాల్స్ సీఈ హెచ్ఎస్ఎస్ పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ మోడల్ ఏటీఎల్ ద్వారా ఒక-ఏడాదిలో చేరుకున్న మైలురాయిని గుర్తుచేసుకునేందుకు గ్రాండ్ స్టూడెంట్ ఇన్నోవేషన్ షోకేస్ ను నిర్వహించింది. సెయింట్ పాల్స్, సమీపంలోని సముదాయాలలోని పాఠశాలల విద్యార్థులు గత ఏడాదిలో అభివృద్ధి చేసిన రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్, ర్యాపిడ్ ప్రోటోటైపింగ్ ప్రాజెక్టను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం సాధికారత, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న శ్రామికశక్తిని సృష్టించడం, యువతలో ఎంటర్ప్రెన్యూర్షిప్ మరియు నైపుణ్యాలను పెంపొందించడంపై భారత ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న అంశాలకు అనుగుణంగా ఉంది.

రుషీల్ డెకర్ లాభాల్లో 11% వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో రుషీల్ డెకర్ నికర లాభాలు 11.03 శాతం పెరిగి రూ.11.36 కోట్లుగా నమోద య్యాయి. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.10.23 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో రూ.210.31 కోట్లుగా ఉన్న నికర అమ్మకాలు.. గడిచిన క్యూ3లో 1.34 శాతం పెరిగి రూ.213 కోట్లుగా నమోదయ్యాయి. వచ్చే 3-4 ఏళ్లలో తమ ఎగుమతులను రూ.500 కోట్లకు చేర్చాలని నిర్దేశించుకున్నామని రుషీల్ డెకర్ లిమిటెడ్ సిఎండి కృపేష్ ఠక్కర్ పేర్కొన్నారు. తాము దీర్ఘకాల వృద్ధిపై దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు.

RUSHIL DECOR LIMITED WE'LL MAKE IT

హిజాబ్ మా హక్కు





- రాజస్థాన్‌లో నిరసించిన ముస్లిం బాలికలు
- బీజేపీ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలపై నిరసన

జైపూర్ : కొందరు విద్యార్థులు హిజాబ్ ధరించడం వల్లనే పాఠశాల వాతావరణం కలుషితమైపోయిందంటూ రాజస్థాన్‌లోని హవామహల్ ఎమ్మెల్యే, హిందూ మత బోధకుడు బాబా బల్ముకుంద్ ఆచార్య చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. దీనిపై జైపూర్‌లోని ఓ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ముస్లిం విద్యార్థినులు తీవ్ర నిరసన తెలిపారు. ఎమ్మెల్యే ప్రకటనను వారంతా ఖండిస్తూ హిజాబ్ ధారణ తమ హక్కు అని నినదించారు. ఎమ్మెల్యే వ్యాఖ్యపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ గంగాపోల్ ప్రాంతంలోని ప్రభుత్వ సీనియర్ సెకండరీ బాలికల పాఠశాల విద్యార్థినులు నిరసన ప్రదర్శన నిర్వహించారు.

'మేము ఏం ధరించాలో చెప్పడానికి ఆయన ఎవరు? మేము ఇక్కడికి చదువుకోవడానికి వచ్చాం. చదువుకుంటాం. ఆచార్య క్షమాపణ చెప్పే వరకూ నిరసన ఆపం. ఆయన ఎప్పుడూ ముస్లింలనే లక్ష్యంగా చేసుకుంటున్నారు.

కొన్నిసార్లు ముస్లింలు నడుపుతున్న మాంసం దుకాణాలను టార్గెట్ చేశారు. ఇప్పుడేమో హిజాబ్ మీద. పాఠశాలలో హిజాబ్ వద్దని ఇవాళ అన్నారు. హిజాబ్ ధరించి పాఠశాలకు రాకుండా రేపు మమ్మల్ని అడ్డుకోవచ్చు. పాఠశాలలో చదువుకుంటున్న ముస్లిం విద్యార్థులే ఆయన లక్ష్యం. హిజాబ్ ధరించడం మా హక్కు' అని వారు స్పష్టం చేశారు. కాగా జరిగిన ఘటనపై ఫిర్యాదు అందితే విచారిస్తామని పోలీసులు తెలిపారు. అయితే ఇప్పటి వరకూ ఈ విషయంపై ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు.

రిపబ్లిక్ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ఆచార్య అతిథిగా హాజరయ్యారు. ఆ సందర్భంగా ఆయన హిజాబ్ ధారణపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనిని సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. 'అసలు ఈ హిజాబ్ దేనికి సంబంధించింది? బాలికలకు వివాహం అయిందనడానికి అది గుర్తా?' అంటూ ఆయన ఉపాధ్యాయులను ప్రశ్నించారు. హిజాబ్ ధరించిన వారు శ్వాస తీసుకోగలరా అని కూడా అడిగారు. హిజాబ్ కారణంగా పాఠశాల వాతావరణం కలుషితమైపోయిందని చెప్పారు. పాఠశాలలో పర్యటించిన సందర్భంగా ఎమ్మెల్యే ఆచార్య భారత్ మాతా కీ జై, సరస్వతి మాతా కీ జై అంటూ నినాదాలు కూడా చేశారు. కొందరు విద్యార్థినులు తనతో గొంతు కలపకపోవడాన్ని గమనించి 'నాతో కలిసి నినాదాలు చేయవద్దని వారికి చెప్పారు' అని అన్నారు. ఆ తర్వాత జై శ్రీరాం అని కూడా ఆయన నినదించారు.

పాఠశాలలో వేర్వేరు డ్రెస్ కోడ్లు ఎలా ఉంటాయని ఆచార్య ప్రశ్నించారు. ఇదే విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయులను అడిగానని చెప్పారు. రెండు సంవత్సరాల పిల్లల నుండి పదో తరగతి చదివే వారి వరకూ హిజాబ్ లేదా బురఖా ధరిస్తున్నారని తెలిపారు. ఆచార్య గత సంవత్సరం జరిగిన రాజస్థాన్ శాసనసభ ఎన్నికల్లో హవామహల్ నియోజకవర్గం నుండి తొలిసారిగా స్వల్ప మెజారిటీతో ఎన్నికయ్యారు.

అప్పటి నుండి ఆయన తన మాటలు, చేతల ద్వారా వార్తల్లో నిలుస్తున్నారు. గతంలో ఆయన మాంసం దుకాణాలను తనిఖీ చేశారు. అవన్నీ అక్రమంగా ఏర్పాటు చేసినవని, వాటిని తొలగించాలని అధికారులకు హుకుం జారీ చేశారు. ఛోటీ కాశీగా పేరుగాంచిన జైపూర్‌ను కరాచీ కానివ్వబోనని చెప్పారు. రాష్ట్రంలోని పీతావస్ గ్రామంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఓ వ్యక్తిపై దాడి చేశారని, అతనిపై ఉమ్మేశారని ఆచార్యపై ఆరోపణలు ఉన్నాయి.

మోడీ గ్యారెంటీ ఒక 'జుమ్లా'

- భారత్‌లో అసలైన సమస్య నిరుద్యోగం, ద్రవ్యోల్బణం
- అందుకే ఇజ్రాయెల్‌కు వెళ్లటానికి సాహసిస్తున్న యువత
- కేంద్రంపై ప్రియాంక గాంధీ ఆగ్రహం



న్యూఢిల్లీ : ఇజ్రాయెల్‌లో ఉపాధి కోసం భారత యువతను అక్కడకు తరలించే చర్యపై కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ సర్కారు తీరును తప్పుబట్టారు. ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, మోడీ గ్యారెంటీ అని చెప్పే మాటలు కేవలం ఒక 'జుమ్లా(అబద్ధపు హామీ)'గా ఆమె అభివర్ణించారు.

భారత్ ఎదుర్కొంటున్న అసలైన సమస్య నిరుద్యోగం, ద్రవ్యోల్బణమనీ, దీనికి బీజేపీ సర్కారు వద్ద పరిష్కారం లేదని ప్రియాంక అన్నారు. ఇజ్రాయెల్ దేశంలో పని కోసం కార్మికులను పంపటానికి నిర్వహించిన రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో ప్రజలు క్యూలో నిలబడిన ఒక వీడియోను ఆమె సామాజిక మాధ్యమం ఎక్స్‌లో షేర్ చేశారు.

" ఒకవేళ ఎక్కడైనా యుద్ధం అనేది జరిగితే.. తొలుత మనం అక్కడున్న మన పౌరులను రక్షించుకుంటాం. తర్వాత వారిని మన దేశానికి తీసుకొస్తాం. అయితే, యుద్ధవాతావరణంలో ఉన్న ఇజ్రాయెల్‌కు వెళ్లటానికి సాహసిస్తున్న వేలాది మంది యువతను ప్రభుత్వం కనీసం రక్షించటంలేదు. ఇది నేటి నిరుద్యోగ ఫలితమే" అని ప్రియాంక 'ఎక్స్' పోస్ట్‌లో హిందీలో రాసుకొచ్చారు. 'ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ', 'ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు', 'మోడీ గారి గ్యారెంటీ' అంటూ ఎన్నికల సమయంలో చెప్పే మాటలు కేవలం జుమ్లా అని ఆమె పేర్కొన్నారు. యువతకు వారి దేశంలో ఉద్యోగాలు రావటం లేదని ప్రశ్నించారు. " యుద్ధవాతావరణంలో ఉన్న ఇజ్రాయెల్‌కు యువతను పంపించటానికి భారత ప్రభుత్వం దేని ఆధారంగా అనుమతులు జారీ చేసింది? మన యువత జీవితాన్ని రక్షించే బాధ్యత ఎవరు తీసుకుంటారు?" అని ప్రియాంక ప్రశ్నించారు. భారత యువత ఇదంతా అర్థం చేసుకుంటున్నదని వివరించారు.

రేవంత్ చాలా ఈజీగా కేసీఆర్‌ని దించేశారు

- సీనియర్ నేత మోత్కుపల్లి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్‌ను దించేందుకు ఎంతో మంది ప్రయత్నించినా సాధ్యం కాలేదని కాంగ్రెస్ సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి చాలా ఈజీగా ఆయన్ను దించేశారని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలు అరికెల నర్సారెడ్డి, రామ్మోహన్‌రెడ్డితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. రేవంత్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడటంతో ప్రజలు ఆనందంగా ఉన్నారని చెప్పారు.

కేసీఆర్ నియంత పాలనను అంతమొందించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఓడిపోయిన తెల్లారి నుంచే కేటీఆర్ బయటకు వచ్చి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. సోనియా ఇచ్చిన తెలంగాణను తానే తెచ్చానని కేసీఆర్ డబ్బా కొట్టుకున్నారని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్ ఆస్తులపై విచారణ చేయించనుందని తెలిపారు.

మైనార్టీలపై కేటీఆర్ దొంగ ప్రేమ : ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

మాజీ మంత్రి కేటీఆర్ మైనార్టీలపై దొంగ ప్రేమ ఒలకపోస్తున్నారని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఎద్దేవా చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లా డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలకు ఏం చేశారని ప్రశ్నించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నేరవేరుస్తుందని భరోసా ఇచ్చారు.

ఇంద్రవెల్లి అమరుల కుటుంబాలతో రెండున సీఎం భేటీ

- మహేష్ కుమార్ గౌడ్ వెల్లడి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెడుతోంది. ఫిబ్రవరి రెండున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లిలో బహి రంగ సభ నిర్వహించి ఎన్నికల శంఖారావాన్ని మొగించనుందని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబాలతో సీఎం రేవంత్ భేటీ అవు తారని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభ వన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇంద్రవెల్లి స్థూపం వద్ద స్మృతివనం నిర్మిస్తామని నాడు హామీ ఇచ్చారని చెప్పారు. రేవంత్ ఆ మాట నిలబెట్టుకోబోతున్నారని తెలిపారు. అక్కడి నుంచే సీఎం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. దేవుడు, మతం పేరిట రాజకీయాలు చేసే బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు ఇంద్రవెల్లి సభ నాంది పలుకబోతోందని హెచ్చరించారు. కనీవినీ ఎరుగని రీతిలో బహిరంగ సభ ఉంటుందన్నారు.

మూడు కోట్లకు చేరువలో కోవిడ్ మరణాలు!

ప్రపంచ గమనం

న్యూయార్క్ : కోవిడ్-19 కారణంగా మరణించిన వారి మరణాలపైన లండన్ నుంచి వెలువడే ఎకనామిస్ట్ మ్యాగజైన్ తాజా గణాంకాలను ప్రచురించింది. ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్ వల్ల చనిపోయిన వారి సంఖ్య 28.5మిలియన్లు అని ఎకనామిస్టు రాసింది. ఈ సంఖ్య 2023లో అధికారికంగా ప్రకటించిన 7మిలియన్ల కంటే 4.1రెట్లు ఎక్కువ. అమెరికాలో కోవిడ్ అక్టోబర్ మధ్యలో వేగవంతమై నూతన సంవత్సరం నాటికి శిఖరాగ్ర స్థాయికి చేరింది. గత మే నెలలో కోవిడ్ పబ్లిక్ హెల్త్ ఎమర్జన్సీ (పిహెచ్ఇ) ని బైడెన్ రద్దు చేయాలని నిర్ణయించిన తరువాత కోవిడ్ వల్ల సంభవించిన మరణాలను అధికారికంగా తక్కువచేసి చూపటం జరుగుతోంది. ఈ వారారంభంలో రోజుకు 10లక్షల కోవిడ్



ఇన్‌ఫెక్షన్లు ఉండగా అమెరికాలో కోవిడ్ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతున్నట్టుగా చూపిస్తున్నారు. తాజా కోవిడ్ వెల్లువలో గత మూడు నెలల కాలంలో 10కోట్ల అమెరికన్లకు కోవిడ్ సోకింది. ఇది అమెరికా మొత్తం జనాభాలో మూడవ వంతు. ఇలా కోవిడ్ సోకినవారిలో చాలామందికి గతంలో కోవిడ్ సోకిన చరిత్ర ఉంది. దీనితో వీరికి సుదీర్ఘ కాలం కోవిడ్ సోకే అవకాశం ఉంటుంది. అంతేకాదు కోవిడ్ పర్యవసానంగా వచ్చే గుండె జబ్బుల, ఇతర కోవిడ్ సంబంధిత ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుంది. ఈ అంచనాలను మిగిలిన ప్రపంచానికి వర్తింపజేసినప్పుడు నేడు ప్రపంచ వ్యాప్తంగా చెలరేగుతున్న జెఎన్-1 రకం కోవిడ్ వల్ల 100 నుంచి 200కోట్ల మందికి కోవిడ్ సోకి ఉంటుంది. అంటే రానున్న రోజుల్లో అనేక లక్షల మందికి దీర్ఘ కాలం కొనసాగే కోవిడ్ సోకే వీలుంటుంది. ఇలా కోవిడ్ మరలా మరలా సోకటంవల్ల గుండె జబ్బులు, మెటబాలిక్, న్యూరలాజికల్ సమస్యలు తలెత్తుతు న్నాయనే ఆందోళన సర్వత్రావుంది. డెసెంబర్ నెలలో 10వేలమంది చనిపోయారని 2024లో పెట్టిన మొదటి పత్రికా సమావేశంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన విషయాన్ని మెయిన్‌స్ట్రీమ్ మీడియా పట్టించుకోవటంగానీ, ఈ ప్రమాదం పర్యవసానాలను గురించి హెచ్చరిం చటంగానీ చేయలేదు. కోవిడ్ మరణాల సంఖ్య వాస్తవ మరణాలను ప్రతిబింబించటం లేదని కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.

'ట్రంప్ గెలిస్తే పుతిన్‌తో అవగాహనకు వస్తాడు : చెక్ ప్రెసిడెంట్

న్యూయార్క్ : డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడయ్యే సాధ్యతవల్ల ఏర్పడే అననుకూల పర్యవసానాలను ఎదుర్కొనేందుకు ఐరోపా దేశాలు సంసిద్ధంగా ఉండాలని చెక్ ప్రెసిడెంట్ పీటర్ పావేల్ అన్నాడు. నవంబర్ లో జరిగే ఎన్నికల్లో రిపబ్లిక్ పార్టీ అభ్యర్థిగా ట్రంప్ గెలవటం జరిగితే ఆయన రష్యా అధ్యక్షుడు వ్లాడీమీర్ పుతిన్‌తో ఒక ఒప్పందానికి వచ్చే అవకాశం ఉంటుందని, అటువంటి ఒప్పందం ఉక్రెయిన్ కు గానీ, ఐరోపా కుగానీ ఏవిధంగాను లాభసాటిగా ఉండదని 'రేడియో జుర్నల్' అనే రేడియో స్టేషన్ కి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూ లో పావేల్ హెచ్చరించాడు. "అమెరికాతోగల స్నేహ సంబంధాలను చెడగొట్టా లనిగానీ, మిత్ర దేశమైన అమెరికాకు సవాలు విసరాలనిగానీ నేను అనటం లేదు. అయితే అనేక సమస్యలను డోనాల్డ్ ట్రంప్ వేరే విధంగా అర్థం చేసుకుంటున్నాడన్న విషయాన్ని మనం వాస్తవ దక్పథంతో అంగీకరించాలి. ఒకవేళ ట్రంప్ గెలిస్తే మనం అమెరికా ప్రజల నిర్ణయాన్ని గౌరవించాలి. అదే సమయంలో మనం దానితోవచ్చే పర్యవసానాలను ఎదుర్కొనేందుకు సిద్ధపడాలి" అని పావెల్ స్పష్టం చేశాడు.

ప్రస్తుత అమెరికా అధ్యక్షుడైన జో బైడెన్ లాగానే డోనాల్డ్ ట్రంప్ కూడా ఈ సంవత్సరం నవంబర్ లో జరగనున్నఎన్నికల్లో అధ్యక్ష పదవికోసం పోటీప డుతున్నారు. తాను అధికారంలోగనుక ఉండివుంటే అసలు ఉక్రెయిన్ యుద్ధమే జరిగేది కాదని ట్రంప్ అనేక సార్లు చెప్పాడు. తనకు రష్యా, ఉక్రెయిన్ నాయకులతో సత్సంబంధాలున్నాయని ఆయన పదేపదే చెబుతుంటాడు. యుద్ధాన్ని ముగించేందుకు



చర్చించటానికి తాను సరియైన స్థితిలో ఉన్నానని కూడా ఆయన చెబుతున్నాడు. అయితే ట్రంప్ తన శాంతి ఒప్పంద స్వరూపం ఎలా ఉంటుందో ఎప్పుడూ చెప్పలేదు. ట్రంప్ ధోరణి చాలా ప్రమాదకరంగా ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాడీమీర్ జెలెన్స్కీ అన్నాడు. జాతీయ భద్రతా ప్యాకేజీ కింద 106బిల్లియన్ల నిధుల ఆమోదం జరగకుండా రిపబ్లికన్లు అడ్డుపడ్డారు. దీనిలో 60బిల్లియన్లు ఉక్రెయిన్ కు అందించే సహాయం కోసం ఉద్దేశింపబడ్డాయి.

బీజేపీతో పొత్తు ఉండదు : అన్నా డీఎంకే

చెన్నయ్ : రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీతో ఎలాంటి పొత్తు ఉండబోదని అన్నా డీఎంకే తేల్చి చెప్పింది. గత సంవత్సరం ఆగస్టులోనే ఎన్డీఏ కూటమి నుండి అన్నా డీఎంకే బయటకు వచ్చింది. రెండు కోట్ల మంది పార్టీ కార్యకర్తల మనోభావాలను, ఆకాంక్షలను గౌరవించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. తాజాగా రాబోయే లోక్‌సభ ఎన్నికల్లోనూ బీజేపీతో ఎలాంటి పొత్తు ఉండదని ఆ పార్టీ నాయకుడు డి.జయకుమార్ చెప్పారు. లోక్‌సభ ఎన్నికల కోసం సీట్ల సర్దుబాటుపై వివిధ పార్టీలతో చర్చలు జరుగుతున్నాయని, దీనిపై సరైన సమయంలో ప్రకటన చేస్తామని ఆయన తెలిపారు.

సీట్ల సర్దుబాటుపై చర్చించేందుకు అన్నా డీఎంకే ఓ కమిటీని ఏర్పాటు చేసింది. దానితో పాటు ఎన్నికల ప్రచార కమిటీని కూడా నియమించింది. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై తన పార్టీ కంటే తనకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చుకుంటారని జయకుమార్ ఎత్తిపొడిచారు. 'ఎప్పుడూ జరగని విషయాలపై అన్నామలై ప్రకటనలు చేస్తుంటారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి ఆయన ఇలా చేస్తారు. అయితే ఈ ఎత్తుగడ ఫలించదు' అని అన్నారు.

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అన్నాదురైపై అన్నామలై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో బీజేపీతో సంబంధాలను అన్నా డీఎంకే తెంచుకుంది. '1950 ప్రాంతంలో మదురైలో జరిగిన ఓ కార్యక్రమంలో హిందూ విశ్వాసాలకు వ్యతిరేకంగా అన్నాదురై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. వీటిని స్వాతంత్ర్య సమరయోధుడు పశుంపన్ ముత్తుమర్లిగ తేవర్ వ్యతిరేకించారు' అని అన్నామలై వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు అన్నా డీఎంకేకు ఆగ్రహాన్ని కలిగించాయి. 1949లో అన్నాదురై డీఎంకేను స్థాపించారు. 1967లో తమిళనాడులో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మాజీ ముఖ్యమంత్రి ఎంజీ రామచంద్రన్‌కు ఆయన రాజకీయ గురువు. ఎంజీఆర్ 1972లో అన్నా డీఎంకేను ఏర్పాటు చేశారు.

ఈడీ ముందుకు తేజస్వీ

- ల్యాండ్ ఫర్ జాబ్ మనీలాండరింగ్ కేసులో ప్రశ్నించిన అధికారులు



పాట్నా : బీహార్‌లో రాజకీయ మార్పులు చోటు చేసుకున్న తర్వాత కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ విచారణలతో వేగం పెంచుతున్నది. రైల్వేలో ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కామ్ కేసులో సోమవారం బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఈడీ విచారించిన విషయం విదితమే. దాని తర్వాతి రోజే మంగళవారం నాడు లాలూ కుమారుడు, బీహార్ తాజా మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్‌ను దర్యాప్తు సంస్థ ప్రశ్నించింది. ఇదే కేసులో మనీ లాండరింగ్‌కు సంబంధించి ఈడీ అధికారులు ఆయనను విచారించారు.

ఉదయం 11.25 గంటలకు పాట్నాలోని ఈడీ కార్యాలయానికి తేజస్వీ చేరుకున్నారు. అక్కడ ఆయన మద్దతుదారులు ఈడీ, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు వినిపించారు. ఇదే కేసులో తేజస్వీని ఈడీ గతేడాది ఏప్రిల్‌లో ఎనిమిది గంటల పాటు విచారించింది. గతేడాది డిసెంబర్ 22న ఈడీ పంపిన సమన్లను తేజస్వీ పట్టించుకోలేదు. ఈ కేసులో లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఈడీ పది గంటల పాటు విచారించిన విషయం విదితమే.

15 మంది పీఎఫ్ఐ కార్యకర్తలకు మరణశిక్ష

తిరువనంతపురం : కేరళలో బీజేపీ నాయకుడు రంజిత్ శ్రీనివాసన్ హత్య కేసులో నిషేధిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ)కు చెందిన 15 మందికి మరణశిక్ష పడింది. ఈ మేరకు మావెలిక్కరల అడిషనల్ సెషన్స్ జడ్జి వి.జి శ్రీదేవీ ఆదేశాలు జారీ చేశారు. అయితే, ఈ తీర్పును కేరళ హైకోర్టు ధృవీకరించాల్సిన అవసరం ఉన్నది. రంజిత్ శ్రీనివాసన్ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర సెక్రెటరీగా పని చేశారు. 2021, డిసెంబర్ 19న అలప్పుజలోని తన ఇంటిలో రంజిత్ శ్రీనివాసన్ అతని భార్య, తల్లి, బిడ్డ ముందే దారుణ హత్యకు గురయ్యారు.

డాక్టర్ రెడ్డీస్‌కు రూ.1,379 కోట్ల లాభాలు

Dr.Reddy's

హైదరాబాద్ : ప్రముఖ ఔషధ ఉత్పత్తుల కంపెనీ డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీస్ 2023-24 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 10.6 శాతం వృద్ధితో రూ.1,378.9 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.1,237.90 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.6,789.80 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ3లో 6.6 శాతం వృద్ధితో రూ.7,236.80 కోట్లకు చేరింది. " మరో త్రైమాసికంలోనూ మేము ఇది వరకు ఎప్పుడూ లేని స్థాయిలో అమ్మకాల ప్రగతిని కనబర్చాము. కొత్త ఉత్పత్తుల ప్రగతికి తోడు అమెరికా మార్కెట్‌లో వ్యాపార వాటా పెరిగింది. యూరప్‌లోనూ కొత్త ఉత్పత్తులకు మద్దతు లభించింది. కీలక వ్యాపారాల బలోపేతాన్ని కొనసాగిస్తాం." అని డాక్టర్ రెడ్డీస్ కో చైర్మన్ జీవి ప్రసాద్ పేర్కొన్నారు. జనరిక్ ఉత్పత్తుల గ్లోబల్ వ్యాపారం 7 శాతం పెరిగి రికార్డ్ స్థాయిలో రూ.6310 కోట్లకు చేరింది. భారత్‌లో 5 శాతం వృద్ధితో రూ.1180 కోట్ల రెవెన్యూ చోటు చేసుకుంది. దేశంలో మూడు కొత్త బ్రాండ్లను విడుదల చేసినట్లు వెల్లడించింది.

డబ్బా కొట్టుకోవటం కాదు... హామీలపై శ్రద్ధ చూపండి...

- కాంగ్రెస్‌కు మాజీ మంత్రి హరీశ్ సూచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చేయని పనులకు డబ్బా కొట్టుకునే బదులు ఎన్నికల హామీల అమలుపై శ్రద్ధ చూపాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సూచించారు. స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందించే ప్రభుత్వ కార్యక్రమం 'వంట అయినంక గరిటె తిప్పినట్టు' ఉందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నర్సుల ఉద్యోగాల భర్తీ ప్రక్రియను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేస్తే, అది తమ ఘనతగా కాంగ్రెస్ హడావుడి చేస్తుండటం దౌర్భాగ్యమని తెలిపారు.. ఫిబ్రవరి 1, 2024 న గ్రూప్ 1 నోటిఫికేషన్ వేస్తామన్న హామీ అమలు మరిచిన ఆ పార్టీ దాన్నుంచి దృష్టి మరల్చేందుకే ఇలాంటి ఆర్భాటాలు చేస్తున్నదని పేర్కొన్నారు.

ఉద్యోగ నోటిఫికేషన్లు ఎప్పుడు?

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం, ఏడాదిలోగా 2 లక్షల పోస్టులను భర్తీ చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. మొదటి క్యాబినెట్ సమావేశంలోనే ఆమోదించి, అభ్యర్థులకు ఎలాంటి అప్లికేషన్ ఫీజు లేకుండా, ఏడాదిలోపే అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ హామీనిచ్చిందని గుర్తుచేశారు. గతంలో ప్రారంభించిన నియామకాల ప్రక్రియను వాటి షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని వాగ్దానం చేసిందని గుర్తు చేశారు. ఆ పార్టీ చెప్పినట్టుగా ఫిబ్రవరి 1న గ్రూప్ 1 నోటిఫికేషన్, అలాగే ఏప్రిల్ 1న గ్రూప్ 2, జూన్ 1న గ్రూప్ 3,4 నియామకాలకు నోటిఫికేషన్, మార్చి1న పోలీసు సహా తరహా యూనిఫాం పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నర్సింగ్ ఆఫీసర్లకు శుభాకాంక్షలు.

స్టాఫ్ నర్సులుగా ఎంపికై బుధవారం నియామక పత్రాలు అందుకోబోతున్న అభ్యర్థులకు హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మన్ననలు పొందేలా అత్యుత్తమ సేవలందించి, ఉద్యోగంలో రాణించాలని ఆకాంక్షించారు. మొత్తం 7,094 స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు (ఎంహెచ్ఎస్ఆర్బీ)ని అభినందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నర్సుల సేవలను గుర్తించి, వారి గౌరవాన్ని మరింత పెంచేలా వృత్తి పేరును ఉన్నతీకరించిందని తెలిపారు.